ప్రభాత సూర్య
www.suryaa.news
తెలుగు జాతీయ దిన పత్రిక
వేల రూ.5/ - పేజీలు : 8 శనివారం 14 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 38
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## నా పోరాటం ఇక్కడితో ఆగదు.. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర పోస్ట్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని కీలకమైన నేతల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ కూడా ఉన్నారు. వీరిలో ఇప్పటికే ఒకరు మంత్రి వర్గంలో ఉండగా మరొకరు ఎమ్మెల్యేగా ఉన్నారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఈయన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు ఉన్న పలుకుబడి, ప్రజాదరణతో ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన బాధ్యతలను విజయవంతం చేసిన ఆయన మంత్రి పదవిపై అనేక ఆశలు పెట్టుకున్నారు.

విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య
www.suryaa.news

# విద్యా వ్యవస్థపై బాధ్యత లేదు

**రేవంత్.. లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమా?**

**తెలంగాణ ప్రజలు చూసేలా ప్రత్యక్ష ప్రసారం చేయిద్దాం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



సూర్య హైదరాబాద్

'రేవంత్‌రెడ్డి గారూ.. ఓటుకు నోటు కేసులో మీరు..ఫార్ములా ఈ అంశంలో నేను.. ఇద్దరమూ ఏసీబీ విచారణను ఎదుర్కొం టున్నాం. న్యాయమూర్తి సమక్షంలో మనిద్దరం లై డిటెక్టర్ పరీక్ష ఎందుకు చేయించుకోకూ డదు. ఈ పరీక్షను టెలివిజన్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తే అసలు దోషులు ఎవరో తెలంగాణ ప్రజలు నిర్ణయిస్తారు. నాతోపాటు లై డిటెక్టర్ పరీక్షకు హాజరయ్యే దమ్ముందా'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాలు చేశారు. శుక్రవారం- మిగతా2లో



## విరిగిన తలుపే కాపాడింది!

- మృత్యుంజయుడు రమేశ్ మనోగతం
- కళ్ల ముందే పలువురు మరణించారు
- మరణం తథ్యమని భావించాను
- గ్రౌండ్ ఫ్లోర్‌పై కూలడం నా అదృష్టం

# రైతు భరోసా తర్వాతే స్థానిక సమరం

- 10-15 రోజుల్లో రైతులకు పెట్టుబడి సాయం
- స్థానిక ఎన్నికలకు ముందే పంపిణీకి కసరత్తు
- నిధుల సమీకరణ ప్రారంభించిన ప్రభుత్వం
- 4వేల కోట్ల రుణం కోసం ఆర్బీఐకి ఇండెంట్



సూర్య హైదరాబాద్

అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా' పెట్టుబడి సాయం మరో 10-15 రోజుల్లోనే అందే అవకా శం కనిపిస్తోంది. జూలై నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం... ఆలో పే రైతు భరోసా పంపిణీని పూర్తి చేయాలని భావిస్తోంది. రైతుల ఖాతాల్లో వానాకాలం రైతు భరోసా జమచేసిన తర్వాతే స్థానిక ఎన్నికల నగారా మోగించనుంది. ఈ క్రమంలోనే నిధుల సమీకరణపై దృష్టి సారించింది. ఇటీవల రిజర్వుబ్యాంకు నుంచి రూ. 3 వేల కోట్ల అప్పు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. మరో రూ.4వేల కోట్లకు శు క్రవారం ఇండెంటు పెట్టింది. ఈ నిధులన్నీ సమకూరాక రైతులకు వానాకాలం పెట్టుబడి సాయాన్ని అందించనుంది. రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల సాగు భూమి - మిగతా2లో



## టాటా చరిత్రలో చీకటి రోజు

- ఉద్యోగులకు లేఖలో సంస్థ ఛైర్మన్
- దర్యాప్తు అంశంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తాం
- బాధ్యతల విషయంలో వెనక్కి తగ్గబోం



## విజయ్ రూపానీకి కలిసిరాని లక్కీ నంబర్

- లక్కీ నంబర్ 1206.. మరణం 12/06
- బైక్, కారు.. ఇలా వాహనమేదైనా ఆ నంబర్ ఉండాల్సిందే
- ఆ సంఖ్య అంటే ఆయనకు అంత ఇష్టం

## బ్లాక్‌బాక్స్‌లో ఏముంటుంది?

ఎక్కువగా వినిపించే మాట 'బ్లాక్‌బాక్స్'

# గురుకులాల్లోనూ డే స్కాలర్

- ఇంజనీరింగ్ ఫీజుల పెంపు వాయిదా!
- ప్రైవేటు కాలేజీల జమా ఖర్చులపై నివేదిక ఇవ్వాలన్న సీఎం
- టాస్క్ ఫోర్స్ తనిఖీల్లోతేలిందేమిటి అంటూ ప్రశ్న..
- అధ్యయనం తర్వాత చూద్దామని వ్యాఖ్య
- గురుకులాలకు తాళాలు, అధికారుల తీరుపై ఆగ్రహం!
- పట్టణాలు, నగరాల్లో ప్రభుత్వ పాఠశాలలు పెంచండి
- విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



సూర్య హైదరాబాద్

"నాణ్యమైన భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారు. అలాంటిచోట్ల మౌలిక వసతులను సంపూ ర్ణంగా వినియోగించుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చి చదువుకొని... ఇళ్లకు వెళ్లేలా డే స్కాలర్లకూ అవకాశం ఇవ్వడంపై అధ్యయనం చేయండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు ఇంజనీరింగ్ ఫీజుల పెంపును వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రైవేటు కాలేజీల జమా ఖర్చుల ప్రతిపాదనలపై సమగ్ర నివేదిక - మిగతా2లో



## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ 3.64% పెంపు

**2023 జనవరి 1 నుంచి వర్తింపు**

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**30.03 శాతానికి చేరిన మొత్తం డీఏ**

సూర్య హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు శుభవార్త తెలిపింది. ఉద్యోగుల డియర్నెస్ అలవెన్స్ (డీఏ)ను 3.64 శాతం పెంచింది. పెంచిన డీఏ 2023 జనవరి 1వ తేదీ నుంచి వర్తిస్తుందని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా శుక్రవారం జారీచేసిన జీవోలు 78, 79లో పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ 26.39 శాతం ఇస్తుండగా.. తాజాగా పెంపుతో 30.03 శాతానికి చేరుతుంది. తాజాగా పెంచిన డీఏను జూన్ నెల వేతనంతో జూలైలో ఇస్తారు. 2023 జనవరి 1వ తేదీ నుంచి 2025 - మిగతా2లో




## పెరిగిన రిజిస్ట్రేషన్లు, రాబడి

- పుంజుకుంటున్న స్థిరాస్తి రంగం
- రెండున్నర నెలల్లోనే 17.72 శాతం వృద్ధి
- ఆదాయం పెంచుకునే మార్గాలపై రిజిస్ట్రేషన్ల శాఖ దృష్టి

# ఇక అసెంబ్లీ పదవులపై కసరత్తు

- సామాజిక, ప్రాంతాల వారీ సమీకరణలపై దృష్టి
- ఖాళీగా చీఫ్ విప్ పదవి.. ఇటీవల రెండు విప్‌లూ ఖాళీ
- చీఫ్ విప్‌గా రెడ్డి సామాజిక వర్గానికి అవకాశం..లేదంటే బీసీ విప్‌లకు ప్రమోషన్?
- విప్‌ల కోసం పరిశీలనలో సామాజిక వర్గానికి రెండు పేర్లు



సూర్య హైదరాబాద్

మంత్రివర్గ విస్తరణ, ఐఏఎస్‌ల బదిలీలు, జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రుల నియామకం తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా అసెంబ్లీ పదవుల భర్తీపై కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. సామాజిక, ప్రాం తాల వారీ సమీకరణలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ చీఫ్ విప్, విప్‌ల నియామకంపై దృష్టి పెట్టినట్లు సమాచారం. ఈ మేరకు ఒక జాబితా కూడా సిద్ధం చేస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. చీఫ్ విప్ పదవిని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలకు ఇచ్చే అవకాశముందని, ఒకవేళ మండలిలో అదే సామా జిక వర్గ నేతకు చీఫ్ విప్ పదవి ఉందని సీఎం - మిగతా2లో

# గురుకులాల్లోనూ డే స్కాలర్

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అసలు ఇంజనీరింగ్ ఫీజులు పెంచాల్సిన అవసరం ఉందా? అని కూడా ఆయన అధికారులను ప్రశ్నించినట్టు తెలిసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలల నిర్వహణ, ఇంజనీరింగ్ కాలేజీల కౌన్సెలింగ్ షెడ్యూల్, టీచర్ల సమస్యలు, ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల పెంపు, గురుకుల హాస్టళ్ల నిర్వహణ తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా ఇంజనీరింగ్ ఫీజుల విషయమై సీఎం.. అధికారులను అనేక ప్రశ్నలు అడిగినట్టు తెలిసింది. అధికార వర్గాల సమాచారం ప్రకారం.. ప్రైవేటు కాలేజీలపై గతంలో వేసిన టాస్క్‌ఫోర్స్ నివేదికలోని అంశాలేంటి? అని నిలదీశారు.

ఫ్యాకల్టీ లేకపోవడం, ఇష్టానుసారం సీట్లు పెంచుకోవడం, అడ్డగోలుగా ఫీజులు వసూలు చేయడం వంటి అంశాలపై టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో తేలిందేంటని ప్రశ్నించారు. అయితే, అధికారులు ఇందుకు సంసిద్ధంగా లేకపోవడంతో సమాధానం చెప్పలేకపోయారు. దీంతో ముఖ్యమంత్రి వారిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'సమీక్షకు వచ్చేటప్పుడు కనీసం అవసరమైన నివేదికలతో రావద్దా?'అంటూ ప్రశ్నించారు. ఫీజులకు, ఇంజనీరింగ్ కౌన్సిలింగ్‌కు లింక్ పెట్టడం సరికాదు.. కాలేజీలపై పూర్తి అధ్యయనం చేసిన తర్వాతే ఫీజుల వ్యవహారం చూద్దాం అని అన్నారు.

**తాళాలపై తీవ్ర ఆగ్రహం..**

అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు బిల్లులు విడుదల చేయలేదని యజమానులు తాళం వేయడంపై సీఎం సీరియస్‌గా స్పందించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇంత జరుగుతుంటే కనీసం ప్రభుత్వం దృష్టికి ఎందుకు తేలేదని నిలదీశారు. విద్యాశాఖ అధికారులు పనిచేస్తున్నారా? లేదా? అనే అనుమానం కలుగుతోందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్కూళ్ళు రీ ఓపెన్ అయిన తర్వాత ప్రభుత్వ స్కూళ్ళల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను అధికారులు వివరించలేకపోవడం కూడా సీఎంను ఆగ్రహానికి గురి చేసింది. బడిబాట కార్యక్రమం ఎక్కడా సజావుగా సాగడం లేదని, టీచర్లు దీన్ని సీరియస్‌గా తీసుకోలేదని, ఉన్నతాధికారులు కూడా పట్టించుకోలేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలాచోట్ల పుస్తకాలు,



దుస్తులు అందడం లేదని విమర్శలు వస్తున్నా అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించినట్టు తెలిసింది. ప్రైవేటు జూనియర్ కాలేజీలు ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నాయని, నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదని, దీనిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు ఇచ్చిన వివరణపై కూడా సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ప్రైవేటు స్కూళ్ళల్లో 25 శాతం ఉచిత సీట్లు ఇచ్చే అంశంపై కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని సీఎం ప్రస్తావించారు.

**కొత్తగా 571 పాఠశాలలు: సీఎం**

ఇరవై మందికన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకుని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యాశాఖపై సీఎం శుక్రవారం నిర్వహించిన సమీక్షకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం ఆదేశించారు.

నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని సూచించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నైపుణ్యం పెంచాలి**

విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు, నైపుణ్యం పెంచేలా విద్యా వ్యవస్థలో మార్పులు తేవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. మౌలిక వసతుల కల్పన, టీచర్లకు శిక్షణ ఇచ్చే విషయంలో ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు.

# ఇక అసెంబ్లీ పదవులపై కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

భావించిన పక్షంలో బీసీ నేతకు కేటాయించే అవకాశముందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. ఇక మొన్నటివరకు విప్‌గా ఉన్న అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను మంత్రిగా, మరో విప్ రాంచంద్రు నాయక్‌ను డిప్యూటీ స్పీకర్‌గా నియమించిన నేపథ్యంలో ఖాళీ అయిన ఆ రెండు పదవులను కూడా భర్తీ చేసే యోచనలో సీఎం ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే సమయంలో సమీకరణలను బట్టి విప్‌ల సంఖ్యను 4 నుంచి 5 లేదా 6కు పెంచే అవకాశాలను కూడా ఆయన పరిశీలిస్తున్నట్టు సమాచారం.

**చీఫ్ విప్ ఎవరికి?**

ప్రస్తుతం అసెంబ్లీలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్‌కుమార్ స్పీకర్‌గా ఉన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా ఎస్టీ వర్గాలకు చెందిన రాంచంద్రునాయక్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఇద్దరు బీసీలు.. కురుమ సామాజిక వర్గం నుంచి బీర్ల అయిలయ్య, మున్నూరుకాపు వర్గం నుంచి ఆది శ్రీనివాస్‌లు విప్‌లుగా ఉన్నారు. మరో రెండు విప్ పదవులు (అడ్లూరి, రాంచంద్రు నాయక్) ఇటీవల ఖాళీ అయ్యాయి. ఇప్పటివరకు చీఫ్ విప్‌ను నియమించకపోవడంతో అది కూడా ఖాళీగా ఉంది. ఇలావుండగా ఇప్పటివరకు స్పీకర్, డిప్యూటీ స్పీకర్, విప్



పోస్టులను రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వలేదు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలోనూ ఆ వర్గం నేతలకు చాన్స్ దక్కలేదు.

ఈ నేపథ్యంలో చీఫ్ విప్ పదవిని ఆ సామాజిక వర్గానికి చెందిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డికి కేటాయిస్తారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. కానిపక్షంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని నియమించే అవకాశాలున్నాయి. ఈ ఇద్దరిలో ఒకరి నియామకం ద్వారా అటు సామాజిక సమీకరణలను పాటించడంతో పాటు రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గ విస్తరణలో ప్రాతినిధ్యం దక్కలేదనే విమర్శకు కొంతవరకు చెక్ పెట్టినట్టు అవుతుందనే ఆలోచనలో సీఎం ఉన్నారని సమాచారం. ఒకవేళ రెడ్డి సామాజిక వర్గానికి కాకపోతే మాత్రం ప్రస్తుతం విప్‌లుగా ఉన్న ఇద్దరు బీసీ నేతల్లో ఒకరికి పదోన్నతి లభించవచ్చని, బీర్ల అయిలయ్య లేదంటే ఆది శ్రీనివాస్‌లను చీఫ్ విప్‌లుగా నియమిస్తారని, తద్వారా మంత్రి పదవుల్లో ఈ వర్గాలకు ప్రాతినిధ్యం లేదన్న వాదనకు తెరపడినట్టవుతుందని యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

**విప్‌ల భర్తీకి సమీకరణాలు**

అసెంబ్లీలో ప్రభుత్వ విప్‌లుగా ఎవరికి అవకాశం ఇవ్వాలన్న దానిపై కూడా సామాజిక, ప్రాంతీయ సమీకరణలను సీఎం రేవంత్ అంచనా వేస్తున్నారు. మాదిగ సామాజిక వర్గం నుంచి వేముల వీరేశం, లక్ష్మీకాంతరావు, మాల సామాజిక వర్గం నుంచి మేడిపల్లి సత్యం శ్రీగణేష్, ఎస్టీ కోటాలో మురళీ నాయియుక్, వెడ్మ బొజ్జుల పేర్లను పరిశీలిస్తున్నారని, సామాజిక ముర్గాలు, ఉమ్మడి జిల్లాల సమీకరణల్లో ఒక్కో వర్గానికి ఒకరిని నియమిస్తారని తెలుస్తోంది. మరోవైపు విప్‌గా మహిళా ఎమ్మెల్యేకు అవకాశం కల్పించే విషయాన్ని కూడా సీఎం రేవంత్ సీరియస్‌గా పరిశీలిస్తున్నారని, ఈ మేరకు త్వరలోనే అసెంబ్లీ పదవుల పందేరం అధికారికంగా ఉండే అవకాశముందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది.

# పెరిగిన రిజిస్ట్రేషన్లు, రాబడి

హైదరాబాద్

రాష్ట్రంలో స్థిరాస్తి రంగం క్రమంగా పుంజుకుంటోంది. తెలంగాణ వ్యాప్తంగా ఇళ్ల స్థలాలు, ఫ్లాట్ల క్రయవిక్రయాలు గతేడాదితో పోలిస్తే పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ రెండో వారం నాటికి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ రాబడిలో 17.72 శాతం వృద్ధి నమోదయిందని.. చర, స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా రెండున్నర నెలల్లో సమకూరిన ఆదాయం సానుకూలతకు అద్దం పడుతోందని ఆ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. '2023, 2024 సంవత్సరాల్లో జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికల ప్రభావం, దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న స్తబ్ధతతో స్థిరాస్తి రంగంలో గత ఏడాది పెద్దగా వృద్ధి నమోదు కాలేదు. అప్పటితో పోలిస్తే ఈ ఏడాది పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయి' అని ఆ శాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

**దస్తావేజుల పరంగానూ..**

దస్తావేజులపరంగా చూసినా వృద్ధి నమోదైంది. 2024లో ఏప్రిల్, మే, జూన్ నెల(రెండు వారాలు)ల్లో 3.24 లక్షల రిజిస్ట్రేషన్లు జరగగా, ఈ ఏడాది అదే రెండున్నర నెలల్లో 3.37 లక్షల(4 శాతం వృద్ధి) రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి.

**సేవలు..సంస్కరణలతో..**

ఏళ్లుగా మూస పద్ధతిని అనుసరిస్తూ వస్తున్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో రాష్ట్ర ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ప్రజలకు వేగవంతమైన, సులభతరమైన సేవలను అందించడంతోపాటు శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే కార్యాచరణ చేపట్టింది. సరికొత్తగా స్లాట్, ఏకీకృత సేవలను అమల్లోకి తెచ్చింది. ఈ నెల రెండో తేదీ నుంచి 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ విధానం అమలవుతోంది. ఎక్కువ లావాదేవీలు జరిగే కార్యాలయాలను గుర్తించి అదనంగా సబ్‌రిజిస్ట్రార్లను నియమించింది. సిబ్బంది సంఖ్యనూ పెంచింది. ఇవన్నీ సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

**విలువల పెంపుపై సందిగ్ధత**

శాఖ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకునే లక్ష్యంతో..భూముల మార్కెట్ విలువలు పెంచేందుకు ఆ శాఖ కసరత్తు ఆరంభించింది. అందులో భాగంగా ఏఏ ప్రాంతాల్లో ధరలను పెంచేందుకు అవకాశం ఉంది, ఎక్కడ తగ్గించవచ్చనే కోణంలో గతేడాది ఓ ప్రైవేటు ఏజెన్సీతో సర్వే చేయించింది. పెంపు శాస్త్రీయంగా ఉండాలనే కోణంలో మదింపు చేపట్టినప్పటికీ దేశవ్యాప్తంగా ఉన్న మార్కెట్ సరళిని పరిగణనలోకి తీసుకుని సవరణ చేపట్టలేదు. తాజాగా ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహించిన సమీక్షలో ధరల సవరణపై చర్చ జరిగినట్లు తెలిసింది. ప్రధానంగా హైదరాబాద్ పరిసర జిల్లాల్లో మార్కెట్ ధరలకు, రిజిస్ట్రేషన్ల విలువకు మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉన్న నేపథ్యంలో పెద్ద ఎత్తున రాబడి కోల్పోతున్నామని ఆ శాఖ అధికారులు ప్రస్తావించినట్టు తెలిసింది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్ విలువలు సవరిస్తే..స్థిరాస్తి రంగం వృద్ధిపై ఆ ప్రభావం ఏ మేరకు ఉంటుందో స్పష్టతకు రాలేకపోయారని, ఇప్పట్లో సవరణ వద్దని పలువురు అధికారులు ప్రభుత్వానికి సూచించారని తెలిసింది.

## రైతు భరోసా తర్వాతే స్థానిక సమరం




-మొదటిపేజీ తరువాయి

ఉన్నట్లుగా రికార్డుల్లో ఉంది. గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద ఎకరాకు రూ.5 వేల చొప్పున పంపిణీ చేయగా... ప్రతి సీజన్‌కు సుమారుగా రూ.7,500 కోట్లు అవసరమయ్యేవి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత యాసంగి(2024– 25) సీజన్‌లో పథకం పేరును రైతు భరోసాగా మార్చి, 2023– 24 యాసంగి సీజన్‌లో 1.52 కోట్ల ఎకరాలకు రూ.7,625 కోట్లు పంపిణీ చేసింది. రైతు బంధును ప్రక్షాళన చేసి కొత్త మార్గదర్శకాలు జారీ చేసేందుకు సమయం పడుతుందంటూ (2024– 25) వానాకాలం సీజన్‌లో రైతు భరోసా ఇవ్వలేదు. ఆ తర్వాత మొన్నటి యాసంగి సీజన్‌లో 57లక్షల మంది రైతులకు చెందిన 84 లక్షల ఎకరాలకు రూ. 5,058 కోట్లు మాత్రమే పంపిణీ చేసింది. 4 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకే పెట్టుబడి సాయం అందించింది. ఇక, ప్రస్తుత వానాకాలం సీజన్‌లో మొత్తం విస్తీర్ణానికి రైతు భరోసా ఇస్తారా? అప్పటి లాగే పెద్ద రైతులను మినహాయించి చిన్న, సన్నకారు రైతులకే పరిమితం చేస్తారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

సాధారణంగా ఏటా వానాకాలం సీజన్‌లో 1.30కోట్ల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తుంటారు. మరో 20 లక్షల ఎకరాలు వ్యవసాయ భూముల జాబితాలో ఉన్నప్పటికీ... సాగుకు యోగ్యంగా లేవు. దీంతో ఈ 20 లక్షల ఎకరాలను రైతు భరోసా నుంచి మినహాయించే అవకాశాలున్నాయి. 1.30లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇస్తే.. రూ.7,800 కోట్లు అవసరమవుతాయి. గత యాసంగి సీజన్ మాదిరిగా చిన్న, సన్నకారు రైతులకే భరోసాను పరిమితం చేస్తే.. రూ.6–7వేల కోట్లు సరిపోయే అవకాశం ఉంది. ఈ మేరకు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిధుల సమీకరణలో నిమగ్నమైంది. ఈ నెల 10వ తేదీన ఆర్‌బీఐ నుంచి రూ.3వేల కోట్ల అప్పు తీసుకున్న సర్కారు.. తాజాగా శుక్రవారం మరో రూ.4 వేల కోట్ల రుణం కోసం ఇండెంటు పెట్టింది. ఈ సొమ్ము 17వ తేదీ నాటికి ఖజానాకు చేరనుంది. ఈ నిధులతోనే రైతుభరోసా అమలుచేయాలనే ఆలోచనలోప్రభుత్వం ఉంది.

**రైతు భరోసా తర్వాతే స్థానిక సమరం**

రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు కూడా వాయిదా పడుతూ వస్తున్నాయి. 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత... 2024 జనవరి, ఫిబ్రవరి నెలల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భావించినా.. లోక్‌సభ ఎన్నికల కారణంగా సాధ్యం కాలేదు. ఆ తర్వాత కులగణన చేపట్టాలని, జనాభాలో ఎవరి వాటా ఎంతో తేలిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఆలస్యమైంది. ఎట్టకేలకు వచ్చే నెలలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్న ప్రభుత్వం.. ఆ లోపే ఒక కీలక పథకాన్ని అమలు చేయాలనే ఆలోచనతో ఉంది. వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశాక, ఎన్నికలకు వెళ్తే బాగుంటుందని రేవంత్ సర్కారు భావిస్తున్నట్లు తెలిసింది.

**క్యాబినెట్ భేటీలో తుది నిర్ణయం**

ఈ నెల నాలుగో వారంలో నిర్వహించనున్న మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, రైతు భరోసాపై చర్చించనున్నారు. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈ నెలాఖరులో జారీ చేయాలా? జూలైలో ఎన్నికలు నిర్వహిస్తే... ఏ తేదీల్లో నిర్వహించాలి? గ్రామపంచాయతీ ఎన్నికలు, ప్రాదేశిక (ఎంపీటీసీ, జడ్పీటీసీ) ఎన్నికలు ఒకే నెలలో నిర్వహిస్తే ఎలా ఉంటుంది? లేకపోతే కొంత వ్యవధి ఇస్తే ఎలా ఉంటుంది? అనే అంశాలు చర్చకు రానున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేలోపే రైతుభరోసా సాయాన్ని పంపిణీ చేయాలని భావిస్తున్న నేపథ్యంలో స్పష్టమైన తేదీని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ 3.64% పెంపు

-మొదటిపేజీ తరువాయి

మే 31 వరకు ఇవ్వాల్సిన డీఏ బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో జమచేస్తారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు డీఏ బకాయిలను 28 వాయిదాల్లో చెల్లిస్తారు. సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) ఉద్యోగులకు 10 శాతం డీఏ బకాయిలను ప్రాన్ ఖాతాల్లో జమచేస్తారు. మిగిలిన 90 శాతం బకాయిలను 28 వాయిదాల్లో జూన్ నెల వేతనంతో నెలవారీగా చెల్లిస్తామని ఉత్తర్వుల్లో వెల్లడించారు. 1 జూలై 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏ అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రత్యేకంగా ఆరు నెలల తర్వాత జారీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

## విద్యా వ్యవస్థపై బాధ్యత లేదు

-మొదటిపేజీ తరువాయి



'ఎక్స్'లో కేటీఆర్ స్పందించారు. 'ప్రభుత్వం నడిపే చేవలేనప్పుడు ప్రజలతో సర్కస్ చేస్తూ వారి దృష్టిని మళ్లిస్తారు. కానీ కాంగ్రెస్ పార్టీతోపాటు దాని జోకర్ సీఎం చేసే హడావుడి మమ్ములను అడ్డుకోలేవు. సోమవారం ఉదయం 10 గంటలకు ఫార్ములా–ఈ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఏసీబీ నుంచి పిలుపు వచ్చింది. చట్టానికి కట్టుబడిన పౌరుడిగా విచారణకు హాజరై ఏసీబీ అధికారులకు పూర్తిగా సహకరిస్తాను. నల్లటి బ్యాగ్ నిండా డబ్బుతో దొరికి పదేళ్లు పూర్తి చేసుకున్నదెవరో చెప్పగలరా. ఓ వైపు రాష్ట్రం దివాలా తీసిందని చెబుతున్న సీఎం రేవంత్.. పదే పదే విచారణలు, ప్రచారాలు పేరిట కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఎందుకు వృథా చేస్తున్నారు'అని కేటీఆర్ ప్రశ్నించారు.

**విద్యా వ్యవస్థపై బాధ్యత లేదు**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కూడా కుంటుపడిందని కేటీఆర్ 'ఎక్స్'లో విమర్శించారు. దీని పట్ల ప్రభుత్వానికి బాధ్యత లేదన్నారు. వానాకాలం సీజన్ మొదలవుతున్నా రైతుభరోసా అమలు విషయంలో ప్రభుత్వానికి ప్రణాళిక లేదని మండిపడ్డారు. పాఠశాలలు పునః ప్రారంభమైనా పాలకులు నిర్లక్ష్యం వీడటం లేదన్నారు.

**ఎమ్మెల్యే పల్లాకు పరామర్శ**

సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేటీఆర్ పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలో చురుగ్గా పాల్గొనాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఆస్పత్రికి వెళ్లిన వారిలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, తాతా మధు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, సండ్ర వెంకటవీరయ్య ఉన్నారు.

# బ్లాక్‌బాక్స్‌లో ఏముంటుంది?

ఎక్కువగా వినిపించే మాట 'బ్లాక్‌బాక్స్'. అహ్మదాబాద్ విమాన దుర్ఘటనలో బ్లాక్‌బాక్స్ దొరికిన నేపథ్యంలో.. ప్రమాదానికి దారితీసిన కారణాలు మరింత స్పష్టంగా అవగతమయ్యేందుకు మార్గమేర్పడింది. ఇంతకీ బ్లాక్‌బాక్సు ద్వారా ఏం తెలుసుకోవచ్చు?

బ్లాక్‌బాక్స్‌ను ఫ్లైట్ రికార్డర్ అని కూడా పిలుస్తారు. ఇది విమాన ప్రయాణాన్ని గురించిన సమాచారాన్ని నిక్షిప్తం చేసే కీలక పరికరం. పేరుకు బ్లాక్‌బాక్సే అయినా ఈ పరికరం నల్లగానూ ఉండదు, బాక్సు ఆకారంలోనూ ఉండదు. విమానాల్లో బ్లాక్‌బాక్స్ ఏర్పాటు చేయడం 1930లలో ప్రారంభమైంది. సెన్సార్ల సాయంతో ఫొటోగ్రాఫిక్ ఫిల్ముపై పది విషయాలకు సంబంధించిన సమాచారాన్ని నమోదు చేసే ఈ పరికరాన్ని ఫ్రెంచి వైమానిక ఇంజినీరు ఫ్రాన్సువా హుసెనో మొదటిసారి రూపొందించారు. విమాన సమాచారాన్ని రికార్డు చేయడంతోపాటు అది కూలడానికి ముందు కాక్‌పిట్‌లో జరిగిన సంభాషణలు, అక్కడి నుంచి వెలువడిన శబ్దాలను కూడా నమోదు చేసేలా ఈ పరికరాన్ని 1954లో డేవిడ్ వారెన్ ఆధునికీకరించారు. ప్రస్తుతం ఈ ఫ్లైట్ రికార్డర్లు ప్రతి విమానంలో అనివార్యంగా మారాయి. విమాన ప్రయాణ భద్రతకు ఎంతగానో దోహదపడుతున్నాయి. అయితే నారింజ లేదా పసుపు రంగులో ఉండే ఈ పరికరానికి బ్లాక్‌బాక్స్ అన్న పేరు మాత్రం స్థిరపడిపోయింది.




**రెండు కీలక భాగాలు**

బ్లాక్‌బాక్స్‌లో రెండు భాగాలుంటాయి. మొదటిది డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డిఎఫ్‌డిఆర్), రెండవది కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సివిఆర్). డీఎఫ్‌డీఆర్ విమాన వ్యవస్థ, వాయుయాన సంబంధ సమాచారాన్ని రికార్డు చేస్తుంది. ఇది విమానంలో కీలక పరికరాలైన ఫ్లాప్‌లు, ఎలివేటర్, రడ్డర్, ఎయిలెరోన్స్‌ల స్థితిగతులతోపాటు విమానం ఎంత ఎత్తులో ఉంది, గాలి వేగం ఎంత, ఇంజిన్ పనితీరు ఎలా ఉంది వంటి సమాచారాన్ని నమోదు చేస్తుంది. సీవీఆర్ అనేది ఒక మల్టీ ట్రాక్ రికార్డరు. ఇది కాక్‌పిట్ నుంచి వెలువడిన ప్రతి శబ్దాన్నీ నిరంతరం రికార్డు చేస్తూనే ఉంటుంది. డీఎఫ్‌డీఆర్ 25 గంటలపాటు రికార్డయిన సమాచారాన్ని నిక్షిప్తం చేస్తుంది. ప్రమాదం జరిగిన ఘడియ నుంచి అంతకు ముందు రెండు గంటల వరకూ కాక్‌పిట్‌లో వెలువడిన ప్రతి శబ్దం సీవీఆర్‌లో నిక్షిప్తమై ఉంటుంది. బ్లాక్‌బాక్స్ నల్లగా ఉంటుందన్న భావన సర్వత్రా ఉంది. అందుకు విరుద్ధంగా ఇది నారింజ లేదా పసుపు వర్ణంలో ఉంటుంది. దీని ఆకారం విమాన శిథిలాల నుంచి తేలికగా కనుగొనేందుకు వీలుగా గుండ్రంగా, సిలిండర్ రూపంలో ఉంటుంది. ఈ పరికరంపై 'ఇది ఫ్లైట్ రికార్డర్. దీన్ని తెరవకండి' అని రాసి ఉంటుంది. విమానం సముద్రంలో పడిపోయిన సందర్భాల్లో బ్లాక్‌బాక్స్ నుంచి నిరంతరం శబ్ద తరంగాలు వెలువడుతూ దర్యాప్తు అధికారులు ఇది ఎక్కడ ఉందో కనుగొనేందుకు వీలుకల్పిస్తాయి. విమానం భూతలంపై కూలినప్పుడు దట్టమైన నారింజ రంగు కారణంగా దీన్ని తేలికగా కనుగొనవచ్చు.

**బ్లాక్‌బాక్స్ ఎందుకు కీలకం?**

విమానం కూలిన సందర్భాల్లో దర్యాప్తు అధికారులు ప్రమాదానికి గల కారణాలను అంచనా వేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ప్రమాదానికి ముందు విమానంలో ప్రతి సెకనూ ఏమేం జరిగిందనే సమాచారాన్ని ఇది రికార్డు చేస్తుంది. అహ్మదాబాద్ విమాన దుర్ఘటనకు కారణం యంత్ర వైఫల్యమా, ఇంజిన్ సమస్యా, పక్షి ఢీకొనడమా, గాలిలో సంభవించిన పేలుడా, లేక మానవ వైఫల్యమా అన్నది బ్లాక్‌బాక్స్‌ను విశ్లేషిస్తే ఇట్టే అవగతమవుతుంది. బ్లాక్‌బాక్స్ లభ్యమైన వెంటనే దాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) సంస్థకు అనుబంధంగా ఉండే ఫోరెన్సిక్ ప్రయోగశాలకు లేదా ఎయిర్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకు పంపుతారు. ఇందులోని మెమరీ మాడ్యూళ్లను నిపుణులు విశ్లేషించి వాస్తవాలను వెల్లడిస్తారు.

# విరిగిన తలుపే కాపాడింది!

అహ్మదాబాద్

అదృష్టంతోపాటు సకాలంలో వేగంగా నిర్ణయం తీసుకోవడం వల్లే తాను ప్రాణాలతో బయటపడగలిగానని అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో మృత్యుంజయుడిగానిలిచిన 40 ఏండ్ల ప్రవాస భారతీయుడు, బ్రిటిష్ వ్యాపారి విశ్వాస్‌కుమార్ రమేశ్ తెలిపారు. అహ్మదాబాద్‌లోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న రమేశ్ శుక్రవారం డీడీ న్యూస్‌తో మాట్లాడుతూ తాను ఎదుర్కొన్న భయానక అనుభవాన్ని వివరించారు. విమానంలోని ఎడమ వైపున ఎమర్జెన్సీ డోరుకు అత్యంత సమీపంలో నేను కూర్చున్న 11ఏ సీటు ఉంది. గురువారం మధ్యాహ్నం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే బీజే మెడికల్ కాలేజీ సముదాయంలో భాగమైన హాస్టల్ భవనంపై విమానం కూలిపోయింది. అదృష్టవశాత్తు నేను కూర్చున్న సీటు భాగం హాస్టల్ ప్రాంగణం గ్రౌండ్ ఫ్లోర్‌పైన పడింది. విమానం డోరు పగిలిపోవడాన్ని చూశాక ఒకసారి ప్రయత్నించి బయటపడవచ్చని అనుకున్నాను. అనుకున్న వెంటనే విమానం నుంచి బయటపడ్డాను' అని రమేశ్ తెలిపారు.



**అంతా క్షణాల్లోనే**

'నా కళ్ల ముందే అంతా క్షణాలలో జరిగిపోయింది. నేను ఎలా బతికానో నేనే నమ్మలేకపోతున్నాను. కొన్ని క్షణాలపాటు నేను చనిపోతున్నానని భావించాను. కళ్లు తెరిచి చూస్తే బతికే ఉన్నాను. సీటు బెల్టును అన్‌లాక్ చేసుకుని విరిగిపోయిన తలుపు కంతలో నుంచి బయటపడ్డాను' అని రమేశ్ వివరించారు. విమానంలోని ఇతర ప్రయాణికులు బయటపడలేకపోవడానికి కారణం అటువైపు హాస్టల్ గోడ ఉండడమేనని ఆయన చెప్పారు.

**ఎలా బతికానో నాకే తెలీదు**

తాను కూర్చున్న సీటు దగ్గర ఒక చిన్న కంత ఏర్పడిందని రమేశ్ తెలిపారు. తన కళ్ల ముందే అనేకమంది ప్రాణాలు కోల్పోవడాన్ని చూశానని, తాను ఎలా బతికానో ఇప్పటికీ తాను నమ్మలేకపోతున్నానని రమేశ్ చెప్పారు. లండన్‌కు 140 కిలోమీటర్ల దూరంలోని లీసెస్టర్ నగరంలో నివసిస్తున్న రమేశ్ సొంతూరు గుజరాత్ పొరుగున ఉన్న కోస్తా పట్టణం డయ్యూ. చికిత్స పొందుతున్న రమేశ్‌ని శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ దవాఖానలో పరామర్శించారు. తాను ప్రమాదం నుంచి బయటపడినా తన ఎడమ చేయి మంటల్లో కాలిందని పేర్కొన్నారు. విమానం నుంచి నడుచుకుంటూ బయటకు వచ్చిన తాను ఎదురుగా కనిపించిన అంబులెన్సులో కూర్చుని దవాఖానకు వచ్చానని రమేశ్ తెలిపారు.

## టాటా చరిత్రలో చీకటి రోజు



ఇంటర్నెట్ డెస్క్

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురైన విషయంపై టాటా గ్రూప్ మరోసారి స్పందించింది. తమకు ఇది కష్టమైన సమయమే అయినప్పటికీ.. బాధ్యతల విషయంలో వెనక్కి తగ్గబోమని ఉద్యోగులకు రాసిన లేఖలో సంస్థ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ పేర్కొన్నారు. సంస్థ చరిత్రలో ఇదో చీకటి రోజుగా పేర్కొన్న ఆయన.. విమాన ప్రమాదం దర్యాప్తు అంశంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎయిరిండియా ప్రయాణికుల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు.

**అండగా ఉంటాం..**

"ఇది చాలా కఠిన సమయం. నిన్న జరిగిన ఘటన వర్ణించలేనిది. మేమందరం ఇంకా షాక్‌లోనే ఉన్నాం. మనకు తెలిసిన ఓ వ్యక్తిని కోల్పోతేనే ఎంతో బాధపడతాం. కానీ, ఒకేసారి ఇంతమంది చనిపోవడం నిజంగా జీర్ణించుకోలేనిది. టాటా గ్రూపు చరిత్రలో ఇదో చీకటి రోజు. ఈ మాటలు ప్రస్తుతం ఓదార్పును ఇవ్వలేవు. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబీకులకు, గాయాలతో బాధపడుతున్న వారికి అండగా నిలుస్తాం. అక్కడ ఏం జరిగిందో అనే విషయాన్ని మీలాగే మేమూ తెలుసుకోవాలని అనుకుంటున్నాం. ప్రస్తుతానికి సమాచారం లేకున్నా.. తప్పుకుండా అన్ని విషయాలు తెలుస్తాయి" అని టాటా గ్రూపు ఛైర్మన్ పేర్కొన్నారు.


**దర్యాప్తు విషయాలపై పారదర్శకత**

ప్రమాద ఘటనపై దర్యాప్తు జరిపేందుకు బ్రిటన్, అమెరికా నుంచి దర్యాప్తు బృందాలు అహ్మదాబాద్‌కు చేరుకున్నాయని, వారికి తమ నుంచి పూర్తి సహకారం ఉంటుందని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. సమాజం పట్ల బాధ్యత విషయంలో టాటా గ్రూపు నిక్కచ్చిగా ఉంటుందని, దర్యాప్తులో వెల్లడయ్యే విషయాలపైనా పూర్తి పారదర్శకంగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రమాదానికి సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తున్నారని, ఈ క్రమంలో ఎన్నో ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అయితే, అందులో కొన్ని సరైనవి, కొన్ని తప్పు కావచ్చని.. ఏదేమైనా కొంత సహనంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు.

**నష్టాన్ని భరిస్తాం..**

ఈ ఘోర ప్రమాదంపై దర్యాప్తులో వాస్తవాలు తెలుస్తాయని, వాటిని తెలియజేయడంలో పూర్తి పారదర్శకత ప్రదర్శిస్తామని టాటా గ్రూపు ఛైర్మన్ హామీ ఇచ్చారు. విశ్వాసం, సంరక్షణ అనే ప్రాతిపదికతోనే ఈ గ్రూపు నిర్మితమైందన్న ఆయన.. కష్టకాలమైనప్పటికీ బాధ్యతల నుంచి, ఏది సరైందో అది చేయడంలో వెనక్కి తగ్గబోమన్నారు. ఈ నష్టాన్ని తాము కూడా భరిస్తామని, వీటిని ఎన్నటికీ మరచిపోమంటూ ఉద్యోగులకు రాసిన లేఖలో చంద్రశేఖరన్ వెల్లడించారు.

## విజయ్ రూపానీకి కలిసిరాని లక్కీ నంబర్




న్యూఢిల్లీ

ఎయిరిండియా విమాన దుర్ఘటనలో మృతి చెందిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్‌రూపానీ కూడా అదృష్ట సంఖ్యను నమ్ముతారు. 1206ను ఆయన తన లక్కీ నంబర్‌గా విశ్వసిస్తారు. ఆయన బైక్, కారు.. ఇలా వాహనమేదైనా ఆ నంబర్ ఉండాల్సిందే. ఆ సంఖ్య అంటే ఆయనకు అంత ఇష్టం. అయితే, కాకతాళీయమే అయినా అదే సంఖ్య ఆయన ఆయువును బలిగొన్నది. విమాన ప్రమాదం జూన్ 12న జరిగింది. అంటే.. 12/06. నిజానికి అది ఆయన లక్కీ నంబర్. కానీ, అదే రోజు ఆయన విమాన ప్రమాదంలో మరణించడం అందరినీ కలచివేసింది. పంజాబ్ బీజేపీ ఇన్‌చార్జిగా ఉన్న విజయ్ రూపానీ లండన్‌లో ఉన్న తన భార్య, కుమార్తెను కలిసేందుకు ఎయిరిండియా విమానమెక్కారు. నిజానికి ఆయన ఈ నెల 5 నుంచి 12 మధ్య లండన్‌లో పర్యటించాల్సి ఉన్నది. అయితే, లూధియానా వెస్ట్ ఉప ఎన్నిక కారణంగా దానిని వాయిదా వేసుకుని 12న ఆయన విమానమెక్కారు.

# జల్దీ ఇల్లు కట్టుకోండి!



హైదరాబాద్

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పేదల కోసం ఐదేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. కానీ, ఇప్పటికి పనులు మొదలైనవి 69 వేలు మాత్రమే. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రెండో సంవత్సరం కొనసాగుతుండటంతో మరో 4.50 లక్షల ఇళ్ల నిర్మా ణానికి కూడా చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ నేప థ్యంలో ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని భావిస్తోంది. అసలే పనుల ప్రారంభంలో ఆలస్యం జరుగుతుండగా, ప్రస్తుతం వానాకాలం కూడా మొదలు కావటంతో ఇళ్ల నిర్మాణం మరింత మందగించనుంది. భారీ వర్షాలు ప్రారంభమైతే అసలు పనులే చేపట్టేందుకు జనం ఆసక్తి చూపరు. వ్యవసాయ పనులు ఊపందుకుంటే పనుల్లోకి వెళ్లేందుకే మొగ్గు చూపుతారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఇళ్ల నిర్మాణం వేగంగా జరిగేలా చూడాలని గృహనిర్మాణ శాఖ నిర్ణయించింది. అందులో భాగంగా అధికారులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి త్వరగా పనులు ప్రారంభించాలని సూచిస్తున్నారు.

**పూర్తయిన ఇళ్లు రెండే..**

కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇళ్లు కూడా ఉన్నాయి. దీంతో వీటి నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇటీవలి నుంచే లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు జారీ చేస్తుండటంతో నెల రోజులుగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 69 వేల ఇళ్లు మాత్రమే మొదలయ్యాయి. వాటిల్లో పూర్తయినవి రెండు మాత్రమే. 15 వేల ఇళ్లకు మాత్రమే ఇప్పటివరకు ఆర్థిక సాయం పంపిణీ జరిగింది. ఇందులో 10 వేల ఇళ్లకు సంబంధించి తొలి విడత బేస్‌మెంట్ లెవల్ నిధులు రూ.లక్ష చొప్పున విడుదల కాగా, మూడు వేల ఇళ్లకు రెండో విడత, మరో రెండు వేల ఇళ్లకు గోడలకు సంబంధించిన నిధులు విడుదలయ్యాయి. మొత్తంగా రూ.100 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయి. నిధులకు ఇబ్బంది లేదని, ప్రతి సోమవారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేయనున్నట్టు ప్రభుత్వం చెబుతోంది.

**భారీ వర్షాలు పడితే ఇసుకకూ కష్టమే..**

రాష్ట్రంలో వానాకాలం మొదలు కావటంతో భారీ వర్షాలు కురిస్తే ఇళ్ల నిర్మాణ పనులకు ఆటంకాలేర్పడతాయని అధికార యంత్రాంగం భయపడుతోంది. దీంతో వర్షాలు ఊపందుకోక ముందే వీలైనన్ని ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలని భావిస్తోంది. ఈ ఇళ్లకు కావాల్సిన ఇసుకను వాగులు, వంకల నుంచి సేకరించి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. భారీ వర్షాలు కురిసి వాగులు నీటితో నిండిపోతే ఇసుక సేకరణ కూడా కష్టమవుతుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈలోపే వీలైనంత మందికి ఇసుకను సరఫరా చేయాలని నిర్ణయించారు. అది జరగాలంటే లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలి. ఇందుకోసం బృందాలుగా అధికారులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వెంటనే పనులు మొదలుపెట్టాలని కోరుతున్నారు.

# ప్రతి కదలికకు కీళ్లే కీలకం


మన ప్రతి కదలికకూ కీలే.. కీలకం! జాయింట్లు మృదువుగా, సజావుగా, సున్నితంగా కదులు తుంటేనే... మన జీవితం హాయిగా, సుఖంగా సాగుతుంటుంది. అది వేళ్ల, మణికట్టు, భుజం, చివరికి పాదాల, వేళ్ల ఏ జాయింట్లు అయినా కావచ్చు.. మోకాలి కీళ్లు కావచ్చు. ఏ కదలికకైనా ఈ కీళ్లే కీలకం. మరి మన శరీరంలో ఈ కీళ్లు ఉగ్రరూపం దాలిస్తే కాలు, చేయి మెదపాలంటే కష్టం. మారు తున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంటాయి. అందులో ఆర్థరైటిస్ కూడా ఒకటి. ఇది గ్రీకు పదాలైన "ఆర్థ్రో" నుండి ఉద్భవించింది, అంటే "ఉమ్మడి", మరియు "ఐటిస్", అంటే "మంట". మానవ ఆర్థరైటిస్ యొక్క మొట్ట మొదటి జాడలు క్రీ.పూ 4500 నాటివి. ప్రారంభ నివేది కలలో, ఆర్థరైటిస్‌ను చరిత్ర పూర్వ ప్రజల అత్యంత సాధారణ వ్యాధిగా సూచిస్తారు. కీళ్ల అరుగుదలనే ఆర్థరైటిస్ అంటాం. కీళ్ల నొప్పులు అధికంగా తుంటి, మోకాలులో వస్తుంటాయి. చేతి, మోచేతిలోనూ కీళ్ల నొప్పులు రావచ్చు. శరీరంలో మోకాలే పెద్ద కీలు. శరీర బరువును సగానికిపైగా మోకాలే మోస్తుంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ కీళ్లలో ఉండే కీలకమైన మృదులాస్థి అనే పదార్థం కరిగిపోతుంది. అది నిరంతరం కరుగుతూ మళ్లీ ఏర్పడు తుండటం దాని ప్రత్యేకత. అయితే 40-45 ఏళ్ల మధ్య మృదులాస్థి పున రుత్పత్తి తగ్గడం మొదల వుతుంది. దీంతో కీళ్లవాపు, నొప్పి, నడవలేక పోవడం వంటివి వస్తాయి. ఈ విధంగా జరగడాన్నే కీళ్ల నొప్పి లేదా ఆర్థరైటిస్ అంటారు. కీళ్లనొప్పికి జన్యు పరమైన కారణాలూ ఉంటాయి. ప్రధానంగా వయసు, జన్యు పరమైన కారణాలతోనే ఆర్థరైటిస్ వస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎంకైలోడింగ్ ఆర్థరైటిస్ అనే 2 రకాలున్నాయి. సాధారణ ఆర్థరైటిస్‌కు ఈ రెండూ భిన్నం. ఈ రెండింటిలో ఉపశాఖలుగా మరో 15 ఆర్థరైటిస్‌లు ఉన్నాయి. ఒకసారి తగులుకుంటే వదిలి పెట్టవు. పూర్తిగా నిర్మూలించలేం. స్టెరాయిడ్స్ తదితర మందులు వాడటం వల్ల వీటిని నియంత్రించ వచ్చు. ఇక సోరియాసిస్ కూడా ఆర్థరైటిస్‌కు దారితీస్తుంది. రీటస్ డిసీజ్ అంటే కంటి చూపు మంద గించడం ద్వారా కీళ్ల నొప్పులు వచ్చే అవకాశ ముంది. ఇలాంటి జబ్బులు వస్తే 20-30 ఏళ్లకే ఆపరేషన్లు చేయాల్సి ఉంటుంది. గతంలో 50-60 ఏళ్లలో కనిపించే ఆర్థరైటిస్‌ను ఇప్పుడు 35-40 ఏళ్లలోనే చూస్తున్నాం. దీన్ని ముందుగా గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోక పోతే మున్ముందు నడవలేని, కదల్లేని పరిస్థితులు రావొచ్చని వైద్యులు హెచ్చరి స్తున్నారు. కింద కూర్చోవడం వల్ల, సాధారణ మరుగుదొడ్లు వాడినా మోకాలి నొప్పులు వస్తాయి. ఈ కీళ్లకు వచ్చే అతి పెద్ద సమస్య ఆర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతా వాచి పోయి కదపాలంటేనే తీవ్రమైన నొప్పి, బాధతో జాయింటులో అరిగి పోవడం వల్ల రావచ్చు. దాన్ని "ఆస్టియో ఆర్థ్రైటిస్" అంటారు. ఇప్పుడు ఎక్కువ మంది అనుభవిస్తున్న మోకాళ్ల నొప్పుల బాధ ఇదే. ఇక ఒంట్లో ఏద్కెనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్లనొప్పి రావచ్చు. దీన్ని "ఇన్ఫెక్టివ్ ఆర్థ్రైటిస్' అంటారు. సొరియాసిస్ వంటి చర్మ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపు, నొప్పి పలకరించవచ్చు. దాన్ని "సొరియాటిక్ ఆర్థ్రైటిస్" అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, నీళ్ల విరేచనాల వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కూడా కీళ్ల వాపు రావచ్చు. దాన్ని "రియాక్టివ్ ఆర్థ్రైటిస్" అంటారు. చికున్‌గన్యా వంటి వైరల్ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపులు రావచ్చు, వీటిని "వైరల్ రియాక్టివ్ ఆర్థ్రైటిస్" అంటారు. ఇలా కీళ్ల వాపుల్లో ఎన్నో రకాలు న్నాయి. అయితే ఇవన్నీ కూడా ఏదో ఒక ప్రత్యేకమైన,



స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ల నొప్పులు! వీటికి భిన్నంగా... స్పష్టమైన కారణమేదీ తెలియ కుండానే ఆరంభమయ్యే అతి పెద్ద సమస్య... రుమటాయిడ్ ఆర్థ్రైటిస్! కీళ్లవాతం!! వేళ్లు, మణికట్టు వంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టి పీడించే ఈ కీళ్లవాతం.. దీర్ఘకాలం ఉండిపోయే సమస్య! దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ల వంటి ఇతరత్రా అవయవాలూ ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ- దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకు వచ్చే విధానాలు అందుబాటులో ఉన్నాయి. మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణ వ్యవస్థ ఉంది. అదే 'రోగ నిరోధక వ్యవస్థ'. మనం వ్యాధుల బారినపడకుండా.. ఎటువంటి సూక్ష్మక్రిము లూ మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారా కాస్తుందీ వ్యవస్థ. రేయిం బవళ్లు ఈ బాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వర్తిస్తుంటుంది. కానీ.. ఒక్కోసారి ఇది ఏకంగా మన శరీర భాగాల మీదే దాడి చేసేస్తుంది. ఫలితమే రకరకాల 'ఆటో ఇమ్యూన్' సమస్యలు. కీళ్లవాతం.. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ కూడా ఇలా తలెత్తే సమస్యే! ఇది మన కీళ్లలో ఎముకల మధ్య ఉండే మృదువ్కెన 'సైనోవియం' పొరను చూసి, దానిపై దాడి చేసి దెబ్బతీయటం ఆరంభిస్తుంది. దీంతో కీళ్లు ఎర్రగా వాచిపోవటం, నొప్పుల వంటి బాధలన్నీ ఆరంభ మవుతాయి. సాధారణంగా ఇతరత్రా కీళ్ల నొప్పులెక్కైతే శరీరంలోని ఏదో ఒకవ్కెపు కీలుకు మాత్రమే వస్తాయి. కానీ రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌లో- ఒకేసారి రెండు వ్కెపులా వాపు కనిపిస్తుంది. అంటే ఉదాహరణకు కుడి చేతి వేలి కీళ్లు వాస్తే, ఎడమ చేతి వేలి కీళ్లు కూడా వాస్తుంటాయి. కుడి మణికట్టు కీలు వాస్తే, ఎడమ మణికట్టు కీలూ వాస్తుంది. అలాగే ఈ వాపు ఏకకాలంలో శరీరంలోని చాలా కీళ్లకూ రావచ్చు. కీళ్లవాతం ఏ వయసు వారికైనా రావచ్చుగానీ సాధారణంగా పెద్దవారి లోనే.. అదీ 30-60 ఏళ్ల మధ్య వయసు వారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ముఖ్యంగా- ఇది మహిళల్లో ఎక్కువ. కీళ్లవాతం సాధారణంగా శరీరంలోని చిన్న కీళ్లతో మొదలవు తుంది. అంటే చేతివేళ్లు, మణికట్టు, కాలివేళ్ల వంటి వాటితో ఆరంభమై క్రమేపీ మోకాలు, తుంటి వంటి పెద్ద జాయింట్లకూ రావచ్చు. వాపు, నొప్పి వంటివన్నీ చిన్న జాయింట్లతో ఆరంభం కావటం దీని ప్రత్యేక లక్షణం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ బాధితుల్లో చాలా కొద్దిమందికి మాత్రమే కీళ్ల మార్పిడి అవసరం అవుతుంది. కీళ్లవాతం కొంతకాలం పెరుగుతూ తగ్గుతూ ఉండటం దీని మరో ప్రత్యేకత. కీళ్లవాతం వచ్చిన తొలిదశలో కీళ్ల మీది పైపొర మాత్రమే దెబ్బతింటుంది. వ్యాధి ముదురుతున్న కొద్దీ క్రమేపీ అది కీళ్లను, లోపలి ఎముకలను కొరికేస్తుంది. ఇంకా తీవ్రమైతే కీళ్ల మధ్య ఖాళీ తగ్గిపోతుంది. దీంతో ఎముకల రాపిడి కారణంగా నొప్పి వస్తుంది. కొన్నాళ్లకు కీళ్లు మొత్తం దెబ్బతింటాయి. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌ను నియంత్రించు కోకపోతే - గుండె జబ్బులు, పక్షవాతం వంటివి పదేళ్ల ముందుగానే వచ్చే ప్రమాదం ఉంది. కళ్లు పొడిబారటం, లాలాజలం తగ్గిపోవటంతో పాటు గుండె చుట్టూ, వూపిరితిత్తుల చుట్టూ నీరు చేరటం వంటి ఇబ్బందులూ ఎదురవ్వచ్చు. వ్యాధిని సత్వరమే గుర్తించి చికిత్స ఆరంభిస్తే ఈ కీళ్ల మార్పిడి అవసరం అంతగా రాదు. చిన్న కీళ్లకు ఈ మార్పిడి అవకాశమూ ఉండదు. అందుకే మందులతో చికిత్సకే ప్రాధాన్యం ఇస్తారు. కీళ్లవాతం బాధితుల్లో చాలామంది పూర్తి విశ్రాంతిగా పడుకుంటూ వ్యాయామం మానేస్తుంటారు. ఇది సరికాదు. వ్యాయామం చేయకపోతే కీళ్లు గట్టిగా బిగుసుకు పోతాయి. కొన్నిసార్లు ఆపరేషన్ చేసినా ఫలితం ఉండక పోవచ్చు. మందులతో నొప్పి తగ్గాక వ్యాయామం మొదలెట్టాలి. నొప్పి తగ్గుతున్న కొద్దీ వ్యాయామం చేసే సమయాన్ని కూడా పెంచుకోవాలి. ఏరోబిక్, యోగా, నడక వంటి వ్యాయామాలు ఏవ్కెనా చేయొచ్చు. పొగ తాగకూడదు. బరువు పెరగ కుండా, శరీరానికి తగ్గట్లుగా ఉండాలి. ఆర్థరైటిస్‌ను ముందుగా గుర్తించకపోతే పనిచేసే సామర్థ్యం తగ్గిపోతుంది. దీనివల్ల శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. ఫలితంగా గుండెకు చేటు తెస్తుంది. అలాగే మెటబాలిజం తగ్గుతుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. మన జనాభాలో సుమారు ఒక శాతం మంది దీంతో బాధపడు తున్నారు. కీళ్ల 20 శాతం అరుగుదల ఉంటే, దాన్ని పెరగకుండా చూసుకోవాలి. మృదులాస్థి పెరగడానికి మందులు ఇస్తారు. అవి వాడాలి. సైక్లింగ్, ఈత వంటివి చేయాలి. దీని వల్ల కీళ్లపై ప్రభావం చూపదు. నిర్ణీత మోతాదులో డాక్టర్ల సూచన మేరకు నడవవచ్చు. ఏదైనా సమతుల్య మైన శారీరక శ్రమ, వ్యాయామం అవసరం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ దీర్ఘకాలిక సమస్య. కాబట్టి చికిత్స కూడా దీర్ఘకాలం, జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది.

# అక్షరయానంలో ఒక ఉద్యమ ప్రతీక

తెలుగు సాహిత్యంలో సామాజిక స్పృహకు, ప్రజల ఆశయాలకు ప్రతినిధిగా నిలిచిన రచయితలలో నాగభైరవ కోటేశ్వరరావు (ఆగష్టు 15, 1931 - జూన్ 14, 2008) ఒక ముఖ్యమైన స్థానం ఆక్రమించారు. కవిగా, నాటక కారుడిగా, విమర్శకుడిగా, పరిశోధకునిగా, అనువాదకునిగా, సంపాదకుడిగా ఆయన చేసిన విస్తృతమైన కృషి తెలుగు సాహిత్యాన్ని మానవీయత, విమర్శనాత్మకత, చైతన్యంతో నింపి ఉంచింది. రెండు తరాల రచయితలకు ఆయన మార్గదర్శిగా నిలిచారు. 1931 ఆగస్టు 15న ప్రకాశం జిల్లా, రావినూతల గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నాగభైరవ, చిన్ననాటి నుంచే సాహిత్య పఠనంపై మక్కువతో పెరిగారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో, అనంతరం ఆంధ్రా విశ్వవిద్యాలయంలో విద్యార్హతలు పొందారు. ఆచార్య గంటి జోగి సోమయాజి, ఖండవల్లి లక్ష్మీరంజనం వంటి మహోన్నతుల వద్ద విద్యనభ్యసించి, భిన్న సాహిత్య భావాల మధ్య బలమైన స్థితిగతిని ఏర్పరచు కున్నారు. 1953లో తెలుగు అధ్యాపకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, విద్యార్థుల్లో పరిశీలనా శక్తిని, విమర్శాత్మక దృష్టిని పెంపొందించారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఆయన సాగించిన సాహిత్య సేవ విస్తృతమైనది. కవిత్వం ద్వారా వ్యక్తిగత భావాలకంటే సమాజం పట్ల బాధ్యతను, చుట్టుపక్కల జరుగుతున్న అన్యాయాల పట్ల స్పందనను ప్రతిబింబించారు. "నాగభైరవ ఖండికలు", "నాగభైరవ గేయాలు" వంటి కవితా సంపుటులు ఆయన లోతైన భావనా వైశాల్యానికి నిదర్శనం. కవిత్వంలో మానవీయత, చారిత్రక అవగాహన, సామాజిక ప్రశ్నలు ఆయనకు కేంద్ర బిందువులు. విమర్శకుడిగా నాగభైరవ కోటేశ్వరరావు, సాహిత్యాన్ని సామాజిక నిర్మాణ ప్రక్రియగా చూశారు. ఆయన విమర్శ రచనలు భావనా లోతుతో పాటు శాస్త్రీయ నిర్మాణాన్ని కలిగి ఉంటాయి. "విమర్శలో నాగభైరవ", "విమర్శ వ్యాసాలు" వంటి గ్రంథాలలో ఆయన శైలీ, దృష్టికోణాలు ప్రతిఫలిస్తాయి. కేవలం సాహిత్య నిర్వచనం కాకుండా, సమకాలీన సమస్యలతో రచనల అనుబంధాన్ని విశ్లేషించడం ఆయన ప్రత్యేకత. అంతేకాకుండా, తెలుగు సాహిత్య పరిశోధనలో కూడా ఆయన చేసిన కృషి ఎంతో విలువైనది. ప్రాచీన సాహిత్యపు మూలాలను వెలికితీసి, ఆధునిక కవుల రచనల



ఆధారిత విశ్లేషణలు చేసి, పాఠకులకు చరిత్ర, ప్రక్రియల మధ్య సంబంధాన్ని వివరించారు. "తెలుగు సాహిత్య వికాసం", "ప్రాచీన తెలుగు సాహిత్యం - ఒక పరిశీలన" వంటి గ్రంథాలు పరిశోధనా శాస్త్రంలో ఆయన స్థాయిని వెల్లడిస్తాయి. అనువాదం అనే క్షేత్రంలో కూడా నాగభైరవ విశేష కృషి చేశారు. ముఖ్యంగా ఆంగ్ల సాహిత్యంలోని విలువైన రచనలను తెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన అనువాదాలు అచ్చమైన తెలుగులో, మూల భావనలతో సింధించబడి ఉంటాయి. నాటక రచయితగా ఆయన 'గొడుగు', 'నిశ్శబ్ద ఉద్యమం' వంటి నాటకాలు వ్రాశారు. ఇవి వ్యవస్థాపిత వ్యవసాయ విధానాలపై విమర్శను, దళితుల స్థితిగతులను సామర్థ్యంగా ప్రతినిధీకరించాయి. అలాగే, కథా రచయితగా 'మూసిన కళ్ల వెలుగు' వంటి రచనల ద్వారా పేదల జీవితాల్లోని కఠినతలు, శ్రమజీవుల ఆవేదనల్ని అక్షరాల రూపంలో ఆవిష్కరించారు. నాగభైరవ రచనా శైలిలో స్పష్టత, సామాజిక బాధ్యత, ఉద్యమ ధ్వని మిళితమై ఉంటాయి. ఆయన భాష ప్రజల భాష. పదబలంతో కాక, భావబలంతో ఆకట్టుకునే శైలి. ఆయన రచనల్లో శోభనా ప్రకృతి వర్ణనలు కాక, శ్రమజీవుల చెమట వాసన ఉంటుంది. జీవితాన్ని మానవత్వపు గళంగా చూడాలన్న తపన ఆయన ప్రతి వాక్యంలో ప్రతిబింబిస్తుంది. అందుకే ఆయనను కేవలం సాహితీవేత్తగా కాక, ఉద్యమకారుడిగా గుర్తించాలి. దళిత హక్కుల ఉద్యమం, విద్యార్థి ఉద్యమాలు, వామపక్ష భావజాలం - ఇవన్నీ ఆయన సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. రచనను మార్పు సాధనంగా వినియోగించిన కవి, పరిశోధకుడు, విమర్శకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రత్యేక సత్కారం, అభ్యుదయ రచయితల సంఘం ప్రజాసాహిత్య పురస్కారం వంటి గౌరవాలు ఆయనకు లభించాయి. అయితే నిజమైన గుర్తింపు, పాఠకుల అభిమానం, ఉద్యమ వేదికల గౌరవం ఆయనకు లభించిన గొప్ప పురస్కారాలు. 1988లో నాగభైరవ కోటేశ్వరరావు అకాలంగా మృతిచెందారు. కానీ ఆయన రచనలు నేటికీ అందరి గుండెల్లో మారు మ్రోగుతు న్నాయి. యువతలో సామాజిక స్పృహను రేకెత్తించేందుకు ఆయన సాహిత్యం మార్గదర్శకంగా నిలుస్తోంది. నాగభైరవ కోటేశ్వరరావు సాహిత్య వారసత్వం - ఒక ఉద్యమ శిలా, ప్రజావాణి, అక్షర సత్యం. ఇందువల్లనే ఆయన్ని "ఉద్యమ ధర్మానికి అక్షర రూపం ఇచ్చిన రచయిత"గా అభివర్ణించవచ్చు.

# అంతులేని విషాదం వెనుక

అహ్మదాబాద్ నుంచి లండన్ గాత్విక్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం గురువారం మధ్యాహ్నం కుప్పకూలింది.ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు. అయితే, విమానం టేకాఫ్ సమయంలో వింగ్ ఫ్లాప్‌లు సమస్యగా ఉండొచ్చని విమానయాన నిపుణులు చెప్పారు. విమానం దిగుతున్నట్లు, అది నేలను తాకినప్పుడు పెద్ద పేలుడు సంభవించినట్లు చూపిస్తుంది.విమానయాన నిపుణుడు జెఫ్రీ థామస్ మాట్లాడుతూ "నేను వీడియోను చూసినప్పుడు, చక్రాలు ఇంకా బయట ఉన్నాయి, కానీ ఫ్లాప్‌లు లోపలికి వెళ్లాయి" అని అన్నారు."ఇది వింతగా ఉంది. ఎందుకంటే విమానం పైకి లేవడానికి సాయం కోసం ఫ్లాప్‌లను సాధారణంగా టేకాఫ్ తర్వాత కొంత సమయం పాటు బయట ఉంచుతారు" అని జెఫ్రీ అన్నారు.చక్రాలు సాధారణంగా 10?15 సెకన్ల తర్వాత లోపలికి వెళ్తాయి. తర్వాత 10?15 నిమిషాలలో ఫ్లాప్‌లను నెమ్మదిగా లోపలికి లాగుతారు" అని ఆయన అన్నారు.మరో నిపుణుడు టెర్రీ టోజర్ మాట్లాడుతూ "వీడియోను చూసి చెప్పడం కష్టం, కానీ ఫ్లాప్‌లు విచ్చుకుని ఉన్నట్లు కనిపించడం లేదు. విమానం సరిగ్గా టేకాఫ్ కాలేకపోవడానికి అదే కారణం కావచ్చు" అని అన్నారు."ఫ్లాప్‌లను సరిగ్గా సెట్ చేయకపోతే, అది మానవ తప్పిదం కావచ్చు. కానీ, వీడియో దానిని నిరూపించేంత స్పష్టంగా లేదు" అని మాజీ పైలట్, బకింగ్‌హామ్‌షైర్ న్యూ యూనివర్సిటీలో సీనియర్ లెక్చరర్ అయిన మార్కో అన్నారు.లండన్‌కు టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం రెండు ఇంజిన్లు పనిచేయకపోవడంతో మేడే కాల్ చేశారు. వెంటనే అది నియంత్రణ కోల్పోయిన మెడికల్ కాలేజీ హాస్టల్ బిల్డింగ్ మీద కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందిలో ఒక్క ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డాడు. మెడికల్ కాలేజీలో లంచ్ టైం కావడంతో చాలా మంది మెడికోలు తినడానికి వచ్చారు. అదే సమయంలో విమానం కూలడంతో మంటలు చెలరేగి దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. ఈ ప్రమాదంలో మెడికల్ కాలేజీ హాస్టల్లోని 24 మంది మెడికోలు సైతం ప్రాణాలు కోల్పోయారు. మృతుల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ సంఘటనపై ఎయిర్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసింది మరియు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చింది. అహ్మదాబాద్‌లోని సివిల్ హాస్పిటల్ పక్కన ఉన్న బిజె మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలిపోయింది. భోజన సమయంలో ఈ సంఘటన జరిగింది, ఆ సమయంలో హాస్టల్‌లోని మెస్ ఏరియా వైద్య విద్యార్థులతో నిండి ఉంది. శిథిలాల ఫోటోలు మరియు వీడియోలు మరియు హాస్టల్‌పై ప్రమాదం యొక్క ప్రభావం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి, ఇది దేశవ్యాప్తంగా షాక్ మరియు దుఃఖాన్ని రేకెత్తిస్తోంది.మరోవైపు విమానయాన శాఖ తన దర్యాప్తును వేగంగా ప్రారంభించింది. విమాన ప్రమాదంపై దర్యాప్తుకు రంగంలోకి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దిగింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రొటోకాల్స్ ప్రకారం ప్రమాద ఘటనపై దర్యాప్తు ప్రారంభించింది. మరోవైపు వివిధ విభాగాల్లోని నిపుణులతో హై-లెవెల్ కమిటీ ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ అధ్యయనం చేయనుంది.అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దర్యాప్తులో సహాయం చేయడానికి యూకే నుంచి అధికారులు భారత్ వస్తున్నారు.ఇండియాలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకు సాయం చేయడానికి సిద్ధమని తాము అధికారికంగా చెప్పినట్లు యూకే ఎయిర్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ తెలిపింది.విమానంలో బ్రిటిష్ పౌరులు ఉన్నందున, యూకే బృందానికి దర్యాప్తులో నిపుణుల హోదా ఇవ్వనున్నారు."మేం నిపుణుల బృందాన్ని ఇండియాకు పంపుతున్నాం. ఈ విషాద సమయంలో ఈ ఘటనతో ప్రభావితమైన ప్రతి ఒక్కరి గురించి మేం బాధపడుతున్నాం" అని ఏఏఐబీ తెలిపిందిఅమెరికా దర్యాప్తు అధికారులు కూడా భారత్ రానున్నారు.యూఎస్ బృందానికి నాయకత్వం వహించనున్నట్లు, క్రాష్ దర్యాప్తుకు సహాయం చేయనున్నట్లు నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్‌టీఎస్‌బీ) ఎక్స్‌లో తెలిపింది.ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసీఏవో) అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా భారత ప్రభుత్వం అవసరమైన సమాచారాన్ని అందిస్తుందని పేర్కొంది.కూలిపోయిన విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్. ఇది అమెరికాలో తయారైంది. మరో వైపు ఈ ప్రమాదం 37 సంవత్సరాల క్రితం జరిగిన విమాన ప్రమాద జ్ఞాపకాలను తిరిగి తెచ్చింది. ఆ ప్రమాదంలో మొత్తం 137 మంది మరణించారు. ఈ ప్రమాదంలో బోయింగ్ 737-200 విమానం వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం వల్ల కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానం నోబుల్ నగర్‌లోని ఒక పొలంలో కూలిపోయింది. ఈ ప్రమాదం భారత చరిత్రలో అత్యంత దారుణమైన విమాన ప్రమాదంగా భావిస్తారు.అది 1988 సంవత్సరం. నవంబర్ 19న, బోయింగ్ 737-200 విమానం అహ్మదాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తోంది. ఈ సమయంలో, వాతావరణం సరిగా లేకపోవడటం వల్ల, విమానం ల్యాండింగ్‌లో ఇబ్బందిని ఎదుర్కొంది. ఈ సమయంలో, ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తుండగా, విమానం విమానాశ్రయానికి సమీపంలోని నోబుల్ నగర్ సమీపంలోని వరి పొలంలో పడిపోయింది. ఇక్కడ విమానం నేలను ఢీకొట్టి కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానంలో ఉన్న 135 మందిలో 133 మంది మరణించారు. 2 మంది ప్రాణాలతో బయటపడ్డారు. అహ్మదాబాద్ విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో చాలా మంది మరణించారు. ఈ ప్రమాదం 1988లో జరిగిన ప్రమాదాన్ని గుర్తు చేసింది. ఆ సంవత్సరం విమానం కూలిపోయినప్పుడు, విమానంలో 135 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో 133 మంది మరణించగా, అద్భుతంగా ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డారు

# రాజన్న ఎక్కడున్నా రాజే

**-మునుగోడు ప్రాంత అభివృద్ధికి కంకణం కట్టుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**
**-ప్రభుత్వ ఏర్పాటులో రాజగోపాల్ రెడ్డిది కీలక పాత్ర**
**-పదవున్నా లేకున్నా ప్రజా సేవకుడు రాజన్న... మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపూర్, సూర్య ప్రతినిధి :** రాజు ఎక్కడున్నా రాజే అనే పదానికి రాజ్ గోపాల్ రెడ్డి నిదర్శనమని పదవులతో సంబంధం లేకుండా ప్రజాసేవలో ముందుండే నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో ఉమ్మడి నల్గొండ జిల్లాల నుండి ఎమ్మెల్యేల గెలుపు కోసం, ఇటీవల జరిగిన ఎంపి ఎన్నికల్లో కీలక భూమిక పోషించింది రాజగోపాల్ రెడ్డి . తెలంగాణ ఏర్పాటు సమయంలో ఎంపీగా పార్లమెంట్లో తన తెలంగాణ నినాదాన్ని, తన గళాన్ని సోనియా గాంధీ కి తన సహచర ఎంపిలతో కలిసి వినిపించి తెలంగాణ ఏర్పాటులో భాగస్వామి అయ్యాడు. పదవులు ఉన్నా, లేకున్నా తన ప్రజా సేవ ఆగదని తెలంగాణ గడ్డమీద కెసిఆర్ ని ఓడించడానికి %డ% కాంగ్రెస్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. రాజన్న అభివృద్ధి, అందుబాటు అనే నినాదంతోనే మునుగోడు ప్రజల మధ్యే ఉంటూ నిరంతరం ప్రజాసేవలో భాగం అవుతారాని,ఆయనకు రాజకీయం అంటే పదవి గాని, అధికారం గానీ కాదనీ, ప్రజల పట్ల ఆయన నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల ఆయన కలలే



ప్రేరణగా నిలిచాయి. మంత్రిగా ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల తీర్చడంలో ముందు ఉంటాడని త్వరలోనే మునుగోడు ప్రాంతంలో డబుల్ రోడ్ల నిర్మాణానికి రూ .163.85 కోట్లు పంచాయితీ రాజ్ నిధులు ఆయన సిఫారసుతో మంజూరు అయ్యాయి అదే విధంగా మునుగోడు ప్రాంతంలో రాబోయే ముడేండ్లలో శివన్న గూడెం ప్రాజెక్ట్ పూర్తి చేసి సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయబోతున్నారు. ఈ సారి మంత్రివర్గంలో మా రాజన్నకి స్థానం లభించకపోవడం మా అందరికీ కాస్త నిరాశ కలిగించినా, రాజన్న ప్రజల మనసు గెలుచుకునే విధంగా సుదీర్ఘకాలంగా తెలంగాణ కోసంసాగించిన పోరాటం, ప్రజాసేవా పట్ల చూపించే నిబద్ధత , రాజన్న నేతృత్వం పట్ల మాకు అపారమైన విశ్వాసం పెంపొందించింది. రాజన్న ఆత్మవిశ్వాసం, అసలైన నాయకత్వ లక్షణాలు ఎల్లప్పుడూ మాకు ప్రేరణ. మన రాజన్న తిరిగి ఇంకా గొప్ప స్థాయికి ఎదగడం అనివార్యం.

## రక్తదానం చేయండి... ప్రాణదాతలుగా నిలువండి

# నేడు ప్రపంచ రక్తదాన దినోత్సవం

**కరీంనగర్, సూర్య ప్రతినిధి:** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ.... సామాజిక సేవ కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తూ.... 54 సార్లు రక్తదానం చేసి 4500 మంది ప్రాణాలను కాపాడిన రక్తదాత గాలిపెల్లి కుమార్ యువతకు స్ఫూర్తి... ఆదర్శప్రాయుడు కరీంనగర్ డివిజన్ బొమ్మకల్ కి చెందిన గాలిపెల్లి అంజమ్మ దుర్గయ్య కుమారుడు గాలిపెల్లి కుమార్ ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న పెద్దల మాటలను కుమార్ అక్షర సత్యం చేసిన గాలిపెల్లి కమార్... అభినందనీయుడు, ఆదర్శప్రాయుడు... ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సామాజిక సేవ కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నారు గాలిపెల్లి కుమార్ . ప్రాణాపాయ స్థితుల్లో కొట్టుమిట్టా డుతున్న అనేక మందికి రక్త దానం చేస్తూ చేయిస్తూ తన మిత్రులతో తోటి వారితో చేయిస్తూ ఎందరో ప్రాణాలు నిలుపుతున్నాడు.ఇప్పటికి 54 సార్లు రక్తదానం చేసిన మెగా బ్లడ్ డోనర్ గాలిపల్లి కుమార్ ఒక్క ఫోన్ కాల్తో ఎక్కడ ఉన్నా రక్త దానం చేస్తూ చేయిస్తూ ఇప్పటి వరకు 6500 మంది ప్రాణాలు కాపాడాడు. రక్త దాన చేతన్య యుద్ధం లో నేను సైతం అంటూ ప్రతి ఇంటిలో రక్త దాతను తయారు చేసే లక్షంగాముందుకు సాగుతున్నాడు. 120 మందికి పైగా కోవిడ్ వాళ్లకు ప్లాస్మా అందించి ప్రాణాలు కాపాడారు. చిరంజీవి ఆక్సిజన్ బ్యాంక్ ద్వారా 150 మందికి ఉచితంగా ఆక్సిజన్ అందించి ప్రాణాలు కాపాడారు కుమార్. కోవిడ్ నమయంలో కరీంనగర్ లో అన్న దానము చేసి అన్నార్తుల ఆకలి తీర్చాడు గాలిపల్లి కుమార్ గత 14 సంవత్సరాలుగా రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటు బ్లడ్ డోనార్, బ్లడ్ మోటివేటర్గా గుర్తింపు తెచ్చుకున్నారు. 10వ తరగతి నుండి సామాజిక సేవచేస్తూ గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఇప్పటి వరకు 54 సార్లు రక్తదానం చేశాను. ప్రత్యక్షంగా, పరోక్షంగా వాట్సప్,



ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ సామాజిక మాధ్యమాల ద్వారా 11,000 మందికి పైగా రక్తదానంపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో ఉన్న వారికి ఇప్పటి వరకు 6,500 మందికి రక్తం అందించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకు 52 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. కోవిడ్-19 లాక్డౌన్ సమయంలో ప్లాస్మాదానంపై అవగాహన కల్పించి 60మందితో



ప్లాస్మాదానం చేపించారు. ఆరోగ్యంగా ఉన్న 18-60 సంవత్సరాలు మధ్య వయసు ఉన్న స్త్రీ, పురుషులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కుమార్ కోరారు. నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, రక్తదాతలందరికీ ప్రపంచ రక్త దాన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పెన్షన్ ఇంటి స్థలము ఇవ్వాలి

**-తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి**





**నల్గొండ ( సూర్యా ప్రతినిధి)** తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పెన్షన్ తో పాటు ఇంటి స్థలము వెంటనే మంజూరు చేయాలని ప్రధాన డిమాండ్ తో నల్గొండ జిల్లా కలెక్టర్ త్రిపాటి కి ఉద్యమకారులు వినతి పత్రం సమర్పించినారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి టీజేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ తోట నరసింహాచారి మాట్లాడుతూ వేలాదిమంది అమరత్వము లక్షలాది మంది పోరాట ఫలితంగా తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడింది గత ప్రభుత్వ 10 సంవత్సరముల పాలనలో ఉద్యమ కారులను ఉద్దేశ పూర్వకంగా విస్మరించింది ఫలితంగా ఉద్యమకారులు ఆర్థికంగా గుర్తింపు లేక మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వారంతా తీవ్ర మనోవేదనకు లోనయ్యారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల లో ఉద్యమకారుల గౌరవాన్ని కాపాడుతామని స్పష్టమైన హామీ ఇచ్చింది .కానీ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్నప్పటికీ ఉద్యమకారుల హామీలను పట్టించుకోవడం లేదు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రతి ఉద్యమ కారునికి 250 గజాల ఇంటి స్థలము హెల్త్ కార్డు కనీస గౌరవ వేతనం బస్సు పాసులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇందూరు సాగర్ గుండెబోయిన నాగేశ్వరరావు వంటి పాక యాదగిరి ఈ వెంకటేశం జి యాదగిరి ఎల్ క్రాంతి కుమార్ ధీరావత్ వీర నాయక్ బి నర్సింలు రాపోలు శ్రీనివాసులు కల్లూరి అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్ వర్సెస్ లోకేశ్.. సోషల్ మీడియా వార్

**విజయవాడ :** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే బాలకృష్ణకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. గతంలో చంద్రబాబు, బాలకృష్ణ చేసిన కామెంట్లు ఇందులో ఉన్నాయి. అలాగే, నారా లోకేశ్ పలువురు అమ్మాయిలతో దిగిన ఫొటోలను కూడా వీడియో రూపంలో జగన్ పోస్ట్ చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో పారదదర్శకంగా పాలన కొనసాగిందని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఏపీలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అన్యాయంగా కేసులో ఇరికించి, అరెస్టు చేశారని తెలిపారు. కూటమి పాలనలో 188 లైంగిక దాడులు జరిగాయని అన్నారు.జగన్ ట్వీట్పై నారా లోకేశ్ దీటుగా స్పందించారు. జగన్ సహా వైసీపీ నేతలు చేసిన కామెంట్లకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. మహిళలంటే ఎందుకింత ద్వేషమని ప్రశ్నించారు.

## తెలంగాణ డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్‌నీ కలిసిన రహీమ్ షరీఫ్

**సంస్థాన్ నారాయణపూర్, సూర్య ప్రతినిధి:** వరంగల్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాటోతు రామచంద్ర నాయక్ తెలంగాణ శాసన సభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ హైదారాబాద్ లోని వారి నివాసంలో రామచంద్ర నాయక్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎంఎల్ఏ గిరిజన బిడ్డ రామచంద్ర నాయక్ నీ డిప్యూటీ స్పీకర్ గా నియమించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## రేవంత్ సర్కార్ యాదవులను చిన్న చూపు చూస్తుంది

**జిల్లా ఓబీసీ సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్**

**సంస్థాన్ నారాయణపూర్, సూర్య ప్రతినిధి :** రేవంత్ సర్కార్ యాదవులను చిన్న చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ యాదవులకు రాష్ట్రంలో 22 లక్షల ఓట్లు ఉన్న ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని పేర్కొన్నారు. ఆనాడు ఎన్టీఆర్ వైఎస్ఆర్ కెసిఆర్ ప్రభుత్వంలో యాదవులకు గుర్తింపు ఉంది నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి హయాంలో బీసీ వర్గానికి చెందిన యాదవులను గుర్తించకుండా అనగదొక్కడానికి ప్రయత్నిస్తున్నారు.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి కేటాయించి యాదవులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ పార్టీ పదవులలో బీసీలకు న్యాయం జరిగిన యాదవులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారూ తక్షణమే యాదవులకు తగిన గుర్తింపు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.



## రాజపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల - డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**



**రాజపేట, సూర్య ప్రతినిధి:** రాజపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గవర్నమెంట్ కాలేజీ లేక సుమారుగా జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఐదు కేంద్రాలు ఉండగా 450 నుంచి 500 మధ్యలో విద్యార్థులు జూనియర్ కాలేజ్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి పై చదువుల కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే శాసనసభ్యులు ఐలయ్య వెంటనే స్పందించి గవర్నమెంట్ జూనియర్ కళాశాల% డ% డిగ్రీ కళాశాల వెంటనే మంజూరు చేయించాలని స్థానిక ఎమ్మెల్యే విద్యాశాఖ మంత్రులు, ఎనుముల రేవంత్ రెడ్డి కి తక్షణమే ఏర్పాటు చేయించి స్థలానికి అనుకూలంగా కూడా హైస్కూల్లో గాని రాజపేట ఏడు కోటర్ లో స్థలం ఉన్నది కావున తక్షణమే కాలేజీ మంజూరు చేయాలని మనవి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట

**అంగన్వాడి సూపర్ వైజర్ కళ్యాణి**

**తుర్కయంజాల్,జూన్ 13, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీలో శ్రీరామ్ నగర్ కాలనీలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులను ఫ్రీ స్కూల్లో చేర్పించాలని అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ కళ్యాణి,అంగన్వాడీ టీచర్ మేతరి స్వప్న, గర్భనీలు బాలింతలు, తల్లులు, చిన్నారులు, ఆయమ్మ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**హైదరాబాద్, సూర్య ప్రతినిధి :** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం రోజున గాయపడి సోమాజిగూడ యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పల్లారాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకున్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



## నోట్ బుక్స్ పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ




**రామడుగు, సూర్య ప్రతినిధి:** వన్నారం గ్రామంలో శుక్రవారం రోజున పాఠశాల ప్రారంభం దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో సాఫ్ట్వేర్ ఉద్యోగి గాజుల శ్రీనివాస్ 10,000 విలువగల నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నోట్ బుక్స్ పంపిణీ చేసిన రామడుగు మాజీ ఎంపీపీ జవాజి హరీష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా గ్రామ ప్రభుత్వ పాఠశాలకు గత సంవత్సరం నోట్ బుక్స్ తో పాటు వంట పాత్రలు అందజేశారు మా పాఠశాలకు ఇంత సేవ చేస్తున్నందుకు మా గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుంట ఓం ప్రకాష్, గుత్తూరి శ్రీనివాస్, పొన్నాల అజయ్, రవీందర్,లక్ష్మయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసిన టీజీవో ఖమ్మం జిల్లా



**ఖమ్మం( సూర్యా ప్రతినిధి)** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనుదీప్ దురిశెట్టి ని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి మర్యాదపూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేద్దాము జిల్లాకు మంచి పేరు తీసుకురావడానికి మీరందరూ సహకరించాలని కోరినారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి పూల మొక్కతో జిల్లా కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ట్రెజరర్ రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ సూరంపల్లి రాంబాబు డాక్టర్ శ్రీనివాస్ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి కలెక్టరేట్ ఏవో స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే జోన్ స్టేషన్‌కు మహర్దశ




**విశాఖపట్టణం :** విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.. స్టేషన్ పునర్నిర్మాణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం పరిష్కారం కావడంతో లైన్ క్లియర్ అయ్యింది. రైల్వే స్టేషన్‌లో పనులు చేపట్టేందుకు కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించగా.. అక్టోబరు నుంచి పనులు ప్రారంభించనున్నారు. 2027 మే నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని 2022లో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బాధ్యతను ఆర్ఎల్‌డీఏకు అప్పగించారు.. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం కూడా నిర్వహించారు. ఈమేరకు అభివృద్ధి ఎలా చేయాలనే దానిపై ఆర్ఎల్‌డీఏ వివరించింది. ఆ తర్వాత ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు అయ్యింది. ప్రధాని నరేంద్రమోదీ మోదు చేతుల మీదుగా నవంబరు 2న వర్చువల్‌గా శంకుస్థాపన జరిగింది.రైల్వేస్టేషన్ పనుల్ని 36 నెలల్లో పూర్తి చేయాలని భావించారు.. ఈ ఏడాది నవంబరుకు ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉంది. ఇంతలో కాంట్రాక్టర్‌కు, ఆర్ఎల్‌డీఏకు మధ్య కొన్ని సమస్యలు వచ్చాయి.. ఆ వెంటనే పంచాయితీ కోర్టుకు చేరడంతో పనులు ఆగిపోయాయి. ముంబై నుంచి వచ్చిన డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ఈ కోర్టు కేసును పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అదనపు పనులతో కొత్త డీపీఆర్ తయారు చేసి ఢిల్లీకి పంపించారు. అక్కడ ఆమోదం ఆమోదం రాగానే అక్టోబరులో పనులు మొదలు పెట్టి 18 నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు. ముందు రైల్వే స్టేషన్‌లోని ఎనిమిది ప్లాట్‌ఫారాలు పదికి పెంచాలని నిర్ణయించారు.తాజా ప్రతిపాదనల్లో వాటిని 14కి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా పెంచిన ప్లాట్‌ఫారాల కోసం జ్ఞానాపురం వైపు చెట్లను తొలగించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు 2027 మే నాటికి పూర్తయిపోతాయనే నమ్మకం ఉందన్నారు విశాఖపట్నం ఎంపీ భరత్. కొత్త కాంట్రాక్టర్ వచ్చారని.. డీపీఆర్‌కు ఆమోదం వచ్చిన వెంటనే పనులు మొదలవుతాయన్నారు. ఈ పనుల్ని వేగంగా పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కనస్ట్రక్షన్ (ఈపీసీ) పద్ధతిలో ఈ కాంట్రాక్టును ఇచ్చారన్నారు భరత్.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### డి. కిషన్, సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి



**తుర్కయంజల్,జూన్ 13, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తుర్కయంజాల్, మన్నెగూడ రెవిన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూములను, చెరువులు, కుంటలు, కాలువలను కాపాడాలని, ప్రభుత్వ భూముల ఆక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా జీవనం కొనసాగిస్తూ అన్ని అర్హతలు కలిగి ఉండి ఇండ్ల స్థలాల కోసం అనేక దఫాలుగా అర్జీలు పెట్టుకున్న అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన భూభారతి సదస్సులో అబ్దుల్లాపూర్మెట్ మండల ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి గారికి మెమోరండం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యదర్శి డి కిషన్ మాట్లాడుతూ అబ్దుల్లాపూర్మెట్ మండలంలోనీ తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ రెవెన్యూ భూములను, చెరువులు కుంటలు కాల్వలను కాపాడడంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.తుర్కయంజాల్ రెవిన్యూ సర్వేనెంబర్ 52, 212, 279, 323, 399, 631, 637 తదితర ప్రభుత్వ రెవెన్యూ భూముల్లో రాజకీయ పలుకుబడి కలిగిన కొంతమంది నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో కుమ్మక్కై తప్పుడు కాగితాలను సృష్టించి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసి యదేచ్ఛగా వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు. మన్నె గూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 7, 8 , 9 ,10 లలో 3.5 ఎకరాల గంగరాయన్ చెరువు శిఖం భూముల్లో ఎన్ఓసి తెచ్చుకున్నా మని చెబుతూ కొంతమంది రియల్ వ్యాపారస్తులు చెరువును వెంచర్ చేసి ప్లాట్లు చేస్తున్నారని అన్నారు. దీనికిపైనే ఉన్న ఎర్రగుంట చెరువు కూడా రియల్ వ్యాపారుల కబంధహస్తాల్లో జిక్కి పూర్తిగా కనుమరుగవుతుందని అన్నారు. ఎంఎం కుంట పరిధిలో హార్డ్వేర్ పార్క్ కోసం తీసుకున్న ప్రభుత్వ సీలింగ్ గైరాన్ పోరంబోకు భూములను శాటిలైట్ ద్వారా కొలిచి హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ గ్రామాల్లో అనేక సంవత్సరాలుగా ఇక్కడే ఉంటూ అన్ని అర్హతలు కలిగి ఉండి ఇంటి స్థలాల కోసం అనేక దఫాలుగా ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ మీ సేవా కేంద్రాల్లో అర్జీలు పెట్టుకున్న అర్హులైన నిరుపేదలందరికీ 60 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలందరినీ సమీకరించి ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ, జె ఆశీర్వాదం, నాయకులు పి శ్రీనివాసులు, ఐ కృష్ణ, బి శంకరయ్య,ఎన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై వైఖరి మారలేదా...



**అమరావతి :** వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే.. అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు.కూటమి ప్రభుత్వం వన్ ఇయర్ పాలనను పూర్తి చేసుకుంది. వైసీపీ అపోజిషన్‌లోకి వచ్చి ఏడాది అవుతుంది. ఈ సంవత్సర కాలంలో పోరాడి నిలబడాల్సిన వైసీపీ ఇంకా అయోమయంలో పడిందా అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఆ పార్టీ తప్పుల మీద తప్పులు చేస్తుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ఎప్పుడు నిరసనలు చేయాలో..ఏ విషయంలో ఎప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించకుండా..అడ్డగోలు నిర్ణయాలు, ఇష్టం వచ్చిన స్టేట్‌మెంట్లతో ఫ్యాన్ పార్టీ ఇంకా ఇరకాటంలో పడుతుందన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఏ విషయంలో అయితే ఎక్కువగా గెలుక్కోవద్దో.. అలాంటి ఇష్యూల్లోనే వైసీపీ అధినేత, ఆ పార్టీ నేతలు అవసరానికి మించి మాట్లాడుతుండటం..ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లను గందరగోళంలోకి నెట్టేస్తుందట. మామూలుగా అయితే అపోజిషన్‌లోకి వచ్చాక పార్టీ బలపడటం చూస్తుంటాం.కానీ వైసీపీ మాత్రం రివర్స్ గేర్‌లో వెళ్తుందన్న టాక్ వినిపిస్తోంది. ప్రతిపక్షం నుంచి బలపడి అధికారం దిశగా ఎదగాల్సిన వైసీపీ..అమరావతి డిబేట్ ఇష్యూను సమర్థించుకునే ప్రయత్నంతో ఇంకా ఇంకా కార్నర్ అయిపోయే పరిస్థితి కనిపిస్తోంది.లేటెస్ట్ కాంట్రవర్సీ అమరావతి దేవతల రాజధాని కాదు..మరో విధమైన రాజధాని అంటూ ఓ సీనియర్ జర్నలిస్ట్ కామెంట్ చేయడం..ఆ డిస్కస్ హోస్ట్‌గా ఉన్న మరో సీనియర్ జర్నలిస్ట్ దానిని వెంటనే ఆపకపోవడం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు, కేసులకు కారణమైంది.ఆ జర్నలిస్ట్ చేసిన కామెంట్సే దుమారం లేపుతున్నాయంటే..వైసీపీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన కామెంట్స్ మరింత ఇష్యూ అవుతున్నాయి. పిశాచాలు కూడా ఇలా చేయరేమో.? వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు అంటూ సజ్జల చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి.సజ్జలపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేయడంతో ఈ ఇష్యూ ఇంకా ఎటువైపు టర్న్ తీసుకుంటుందోనన్న సస్పెన్స్ అయితే కంటిన్యూ అవుతోంది. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు పెట్టారని కోరారు. ఇది ఇలా ఉంటే ఆ సీనియర్ జర్నలిస్ట్ అరెస్ట్‌పై వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది.జరుగుతోన్న..జరగబోయే నష్టాన్ని అంచనా వేయడంలో వైసీపీ థింక్ ట్యాంక్ కచ్చితంగా ఫెయిల్ అయిందనేది ఎనలిస్టుల అభిప్రాయం. మహిళలతో ముడిపడి ఉన్న ఇష్యూ..పైగా అమరావతి రాజధానిగా ఏపీ ప్రజల సెంటిమెంట్‌గా ఉంది. అలాంటి సెన్సిటివ్ అంశాన్ని హ్యాండిల్ చేయడంలో ఫ్యాన్ పార్టీ విఫలమైందన్న టాక్ వినిపిస్తోంది. లాస్ట్‌కు ఇప్పుడు ఈ ఇష్యూలో వైసీపీ నేతలెవరూ స్పందించేందుకు మీడియా ముందుకు రాలేని పరిస్థితి.మొదటినుంచి మూడు రాజధానుల వ్యవహారంతో అమరావతి రైతులు వర్సెస్ జగనన్నట్టుగా రాజధాని ప్రాంతంలో పరిస్థితులు ఉన్నాయి. గత ఎన్నికల్లో రాజధాని అంశం వైసీపీకి ఓటమికి కారణమైవాటిల్లో ప్రధానమైంది. అమరావతి రైతుల విషయంలో జగన్ సర్కార్ వ్యవహరించిన తీరు, ఏపీకి రాజధానే లేకుండా చేశారన్న విమర్శలతో.. ఎన్నికల్లో ఘోర పరాజయం కావాల్సి వచ్చింది.ఆ తర్వాత కూడా రాజధానిపై వైసీపీ తన స్టాండ్‌ను మార్చుకున్నట్లు కనిపించడం లేదు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏదైనా మిస్టేక్స్ చేస్తే ఎలానో సరి చేసుకుంటుంటాయి. కానీ వైసీపీ మాత్రం తెగే దాక లాగుతున్నట్లు కనిపిస్తోంది. ఇక ఆ పార్టీ నేతల్లో కొందరు అయితే అమరావతి ఒక్కటే రాజధాని అని చెప్పేస్తున్నారు. ప్రజలు అంతగా తీర్పు ఇచ్చాక మళ్లీ మూడు రాజధానుల జోలికి వెళ్లబోమని కూడా అంటున్నారు.కానీ వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు. లేటెస్ట్ ఎపిసోడ్ వైసీపీకి తీవ్ర నష్టం చేసేదే. సదరు జర్నలిస్ట్ అలాంటి వ్యాఖ్యలు చేయగానే దానికి సరైన వివరణ ఇస్తే వివాదం అంతటితో ముగిసిపోయే అవకాశం ఉండేది. కానీ సమర్థించుకునే ప్రయత్నం చేస్తుండటంతో వైసీపీపై నెగెటివ్ ఇంపాక్ట్ పడుతుంది. ఇలా ఫ్యాన్ పార్టీ వ్యూహాత్మక పొరపాటు టీడీపీకి అస్త్రంగా మారుతుంది. జరుగుతున్న పరిణామాలను ఎమోషన్‌తో కాకుండా ఎనలైజ్ చేసుకుని ముందుకు వెళ్తేనే వైసీపీకి మంచిదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ట్రబుల్ షూటర్ కి ట్రబుల్స్

**విజయవాడ :** ఇటీవల పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై రెచ్చిపోతున్నారు. గతంలో మాదిరిగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్ గా అవతారం ఎత్తారు. పార్టీ శ్రేణులు, కేసుల బాధితుల విషయంలో జగన్మోహన్ రెడ్డి నానికి బాధ్యతలు అప్పగిస్తున్నారు.మాజీ మంత్రి పేర్ని నాని చుట్టూ ఉచ్చు బిగుస్తోందా? ఆయన అరెస్టు తప్పదా? ఆయనతో పాటు కుమారుడు కిట్టు అరెస్టు అవుతారా? అందుకే పేర్ని నాని పార్టీ శ్రేణులతో అత్యవసర సమావేశం నిర్వహించారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పేర్ని నానిపై ఫుల్ ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా రేషన్ బియ్యం పక్కదారి విషయంలో నాని భార్యపై కేసు నమోదు అయింది. వారికి చెందిన గోదాముల నుంచి పౌరసరఫరాల శాఖకు చెందిన బియ్యం పెద్ద ఎత్తున మాయం అయ్యింది. అప్పట్లో భార్య పేరిట కేసు నమోదు కావడంతో ఓ 15 రోజులపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు పేర్ని నాని కుటుంబ సభ్యులు. అప్పట్లో కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం.. న్యాయస్థానం మంజూరు చేయడం తరువాత బయటకు కనిపించారు.అయితే ఇటీవల పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై రెచ్చిపోతున్నారు. గతంలో మాదిరిగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్ గా అవతారం ఎత్తారు. పార్టీ శ్రేణులు, కేసుల బాధితుల విషయంలో జగన్మోహన్ రెడ్డి నానికి బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఆయన సైతం పాత విధానంలో మాదిరిగా కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. కూటమి నేతలకు సవాల్ విసురుతున్నారు. దీనిని ఎంత మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు టిడిపి, జనసేన శ్రేణులు. పేర్ని నాని విషయంలో అంత ఉదాసీనత ఎందుకని కూటమి నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి తరుణంలో పేర్ని నాని చుట్టూ నకిలీ ఇళ్ల పట్టాల కేసు బిగుసుకుంటున్నట్లు సమాచారం.2024 సార్వత్రిక ఎన్నికలకుముందు రాజకీయ లబ్ధి పొందేందుకు పేర్ని నాని నకిలీ ఇళ్ల పట్టాలు సృష్టించారన్నది ప్రధాన ఆరోపణ. 2024 ఎన్నికల్లో తాను తప్పుకున్నారు. తన కుమారుడు కిట్టుకు అవకాశం ఇచ్చారు. అయితే అక్కడ రాజకీయ ప్రత్యర్థిగా సీనియర్ నేత కొల్లు రవీంద్ర ఉన్నారు. ఈ నేపథ్యంలో కుమారుడిని గెలిపించుకునేందుకు నియోజకవర్గంలో నకిలీ ఇళ్ల పట్టాలు వేలాదిగా అందించారని ఆరోపణలు ఉన్నాయి. అయితే ఇప్పుడు ఆ కేసును తెరపైకి తెస్తోంది కూటమి ప్రభుత్వం. రాజకీయ లబ్ధి కోసం వేలాది మందిని మోసం చేశారని అభియోగాలు మోపుతోంది. అందుకే మాజీమంత్రి పేర్ని నానితో పాటు ఆయన కుమారుడు కిట్టు సైతం అరెస్టు అవుతారని ప్రచారం నడుస్తోంది.మరోవైపు సొంత నియోజకవర్గంలో పార్టీ శ్రేణులతో అత్యవసర సమావేశం నిర్వహించారు మాజీమంత్రి పేర్ని నాని. తన విషయంలో కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోందని చెప్పుకొచ్చారు. తన భార్యను జైల్లో పెడతారని భావించి 15 రోజులపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయానని చెప్పుకొచ్చారు. ఇటువంటి పరిస్థితి ఇంకో నాయకుడికి రాకూడదని అభిప్రాయపడ్డారు. ఒకానొక దశలో రాజకీయాలనుంచి తప్పుకుంటే మేలు అన్న నిర్ణయానికి వచ్చినట్లు కూడా చెప్పారు

# బిజినెస్

## ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు



బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి.. బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత కొన్ని రోజుల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మరోసారి లక్ష దాటేందుకు సిద్ధమవుతోంది. ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితితో పాటు అమెరికా చైనా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక బంగారానికి మన భారతీయ సాంప్రదాయంలో ప్రత్యేక స్థానముంది. జూన్ 13న దేశీయంగా తులం బంగారం ధర 99,290 రూపాయల వద్ద ట్రేడవుతోంది. మరో పక్క వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు..లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,440 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,160 రూపాయల వద్ద కొనసాగుతుంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద ఉంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.

## టీఎంసీకి ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల విరాళం




విశాఖపట్నంలో అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు ఐసిఐసిఐ బ్యాంక్, టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ) శంకు స్థాపన చేశాయి. ఇరు సంస్థలు సంయుక్తంగా హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ (హెచ్‌బీసీహెచ్ఆర్‌సీ)లో కొత్త భవనాన్ని ఏర్పాటు చేయనున్నాయి. దీని కోసం ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, టాటా మెమోరియల్ సెంటర్ (ముంబయి) డైరెక్టర్ సుదీప్ గుప్తా సమక్షంలో ఐసిఐసిఐ బ్యాంక్ ఛైర్మన్ ప్రదీప్ కుమార్ సిన్హా కొత్త భవనం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాదాపు 3.9 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ బ్లాక్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. 2027 నాటికి పూర్తి కానున్న ఈ ఎనిమిది అంతస్తుల భవనం ఏడాదికి 3,000 మంది రోగులకు సేవలను అందించనుంది. ప్రస్తుత హెచ్‌బీసీహెచ్ఆర్‌సి ఏడాదికి 6,200 రోగులకు సేవలందిస్తోంది. కొత్త బ్లాక్‌లో 555 పడకలు ఉంటాయని సందీప్ బాత్రా తెలిపారు. విశాఖ, నవీ ముంబయి, న్యూ చండీగఢ్‌లో కొత్తగా మూడు టీఎంసీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తొలుత రూ.1200 కోట్ల విరాళం ఇవ్వాలని యోచించామని.. ప్రస్తుతం పెరిగిన అవసరాల రీత్య రూ.1,800 కోట్లకు పెంచుతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

## 1.80 లక్షల మోసపూరిత లింక్‌లను
# బ్లాక్ చేసిన ఎయిర్‌టెల్

భారతదేశంలోని అత్యంత డిజిటల్‌గా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకటిగా తెలంగాణ స్థానం పొందడంతో, దాని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఆన్‌లైన్ మోసాల ముప్పు పెరిగింది. మోసగాళ్ళు ఫిషింగ్ లింక్‌లు, నకిలీ డెలివరీలు, నకిలీ బ్యాంకింగ్ హెచ్చరికల ద్వారా వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. భారతీ ఎయిర్‌టెల్ తెలంగాణలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుండి కస్టమర్‌లను రక్షించే లక్ష్యంలో గణనీయమైన పురోగతిని ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ద్వారా మోసాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తోంది. ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేయడంలో భాగంగా ఎయిర్‌టెల్ 180,000 కంటే ఎక్కువ హానికరమైన లింక్‌లను బ్లాక్ చేసింది. అలాగే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 5.4 మిలియన్లకు పైగా వినియోగదారులను రక్షించింది. దాని అధునాతన మోస-గుర్తింపు వ్యవస్థను ప్రారంభించిన కేవలం 25 రోజుల్లోనే ఈ ఘనతను సాధించినట్లు ఎయిర్‌టెల్ తెలిపింది. అయితే పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుంచి తెలంగాణలోని వినియోగదారులను రక్షించే వ్యవస్థలో తాము గణనీయమైన పురోగతి సాధించామని ఎయిర్ టెల్ ప్రకటించింది. అన్ని ఎయిర్‌టెల్ మొబైల్, బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లకు స్వయంచాలకంగా ప్రారంభించిన ఈ అధునాతన వ్యవస్థ టెలిగ్రామ్, ఇతర బ్రౌజర్‌లలో లింక్‌లను స్కాన్ చేసి ఫిల్టర్ చేస్తుంది. ఇది ప్రతిరోజూ 1 బిలియన్ లను పరిశీలించడానికి రియల్-టైమ్‌లో మేధస్సును ఉపయోగించుకుంటుంది. అలాగే 100 మిల్లీసెకన్లలోపు హానికరమైన సైట్‌లకు యాక్సెస్‌ను బ్లాక్ చేస్తుంది. మోసగాళ్లు ఇతర లింకులను పంపిస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారు. అలాంటి లింక్‌లను ఎయిర్‌టెల్ గుర్తించి వెంటనే బ్లాక్ అయ్యేలా చర్యలు చేపడుతోంది. ఎయిర్‌టెల్ ఈ సైట్‌ను ప్రమాదకరంగా గుర్తించి బ్లాక్ చేస్తుంది. దీని వల్ల వినియోగదారులు మోసపో కుండా రక్షించేందుకు దోహదపడుతుందని ఎయిర్‌టెల్ తెలిపింది. ఈ రియల్-టైమ్ ఇంటర్‌సెప్షన్ వినియోగదారులు అన్ని రకాల మోసాలకు బలైపోకుండా నిరోధిస్తుంది. ఈ సందర్భంగా ఎయిర్‌టెల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సిఇఓ అజయ్ అనంతపద్మనాభన్ మాట్లాడుతూ.. మా కస్టమర్లను అన్ని రకాల మోసాల నుండి రక్షించడం మా అత్యున్నత ప్రాధాన్యత.. ఈ పరిష్కారాన్ని ఉచితంగా అందించడానికి అంకితభావంతో ఉన్నాము.. ఈ ప్రాంతంలో మా సామర్థ్యాలను మెరుగుపరచడానికి, మా కస్టమర్ల అత్యవసర అవసరాలను తీర్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఇ×-ఆధారిత మోస గుర్తింపు వ్యవస్థ చాలా అవసరం. మా పరిష్కారం తెలంగాణలోని కస్టమర్లకు సైబర్ మోసానికి వ్యతిరేకంగా బలమైన రక్షణను అందిస్తుందని, వారు డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌ను హామీతో నావిగేట్ చేయడానికి వీలు కల్పిస్తుందని తాము విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, డిజి అండ్ డైరెక్టర్, ఐపిఎస్, శిఖా గోయెల్ మాట్లాడుతూ.. తెలంగాణలో సైబర్ సెక్యూరిటీ చొరవ మోసాలను పరిష్కరించడానికి దాని ప్రయత్నాలను విస్తృతం చేస్తోందన్నారు. వినియోగదారులకు ఎలాంటి సైబర్ మోసాలు జరుగకుండా భద్రతా చర్యలను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.




## అల్పెన్ లిబే తొలి లిక్విడ్ చాకో ఫిల్డ్ పాప్




అల్పెన్ లిబే ఎక్లైర్స్ ను కుటుంబాలు ఎంతో కాలంగా ఇష్టపడుతున్నాయి. దాని సిగ్నేచర్ సమృద్ధి, లిక్విడ్ చాకొ వంటి సెంటర్ - వినియోగదారులు ప్రేమించి ఆశించే ఆనందం హాల్ మార్క్ భోగలాలసత్వం. ఈ దిగ్గజపు అనుభవం ఆధారంగా, అల్పెన్ లిబే ఇప్పుడు చాకొ వంటి లిక్విడ్ ఫిల్లింగ్ తో భారతదేశపు మొదటి లాలీపాప్ - అల్పెన్ లిబే ఎక్లైర్స్ పాప్ విడుదల చేసి సరికొత్త రూపంలో అదే చాకొ వంటి ఆనందాన్ని తెచ్చింది.రూ.5కి, ఎక్లైర్స్ పాప్ ప్రీమియం ఇంద్రియాల అనుభవం అందిస్తుంది - సమృద్ధియైన, సెంటర్ లో ప్రవహించే చాకొ వంటి దానితో ప్రసిద్ధి చెందిన నమిలే కారామెల్ ఎక్స్ టీరియర్ ను కలిపింది. ఇది ఏ సమయంలోనైనా తమ కోరికలను సంతృప్తిపరచుకోవాలని కోరుకునే యువత, యుక్త వయస్కుల వారి కోసం సౌకర్యవంతంగా, ప్రయాణిస్తూనే నమలదగిన రూపంలో, రూపొందించబడింది. మీరు దానిని నెమ్మదిగా ఆస్వాదిస్తున్నా లేదా ఆ ఒక్క, ఆనందకరమైన బైట్ ను ఎంచుకున్నా, ఎక్లైర్స్ పాప్ రోజూవారీ చిరుతిండిని స్వచ్ఛమైన చాకొ వంటిది ఆనందంగా మారుస్తుంది. “అల్పెన్ లిబే ఎక్లైర్స్ పాప్ తో, అత్యంతగా ఇష్టపడిన అనుభవాన్ని కొత్త, సౌకర్యవంతమైన రూపంలోకి విస్తరించడమే మా లక్ష్యం. ఎక్లైర్స్ చాకొ వంటిది సెంటర్ ను ఎంత లోతుగా ప్రేమించారో మాకు తెలుసు. ఈ ఉత్పత్తి అన్ని విధాల ఆ లాలసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తుంది. యువత, యుక్త వయస్సుకల వారు సమృద్ధియైన, మరింత లీనమయ్యే ట్రీట్స్ ను రోజూవారీ రూపాల్లో కూడా కోరుకుంటున్నారు %-% ఎక్లైర్స్ పాప్ అక్షరాలా అది మాత్రమే. ఇది ఒంపు తిరిగినది కాదు, వారు ఇప్పటికే ఆనందిస్తున్న దానికి సహజమైన అభివృద్ధి,” అని గుంజన్ ఖేతన్, డైరెక్టర్ మార్కెటింగ్, పర్ఫెట్టి వాన్ మిల్లే ఇండియా అన్నారు.

## రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఆలౌట్..
# సఫారీలను ఊరిస్తున్న లక్ష్యం!




తొలి రోజు నుంచి ఊహించని మలుపులతో ఆసక్తి రేపుతున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ క్లైమాక్స్‌కు చేరింది. రెండు రోజులుగా ఆధిపత్యం చేతలు మారుతూ వచ్చిన పోరులో విజేత ఎవరో తేలిపోనుంది. తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగుల ఆధిక్యం సాధించిన ఆస్ట్రేలియా.. రెండో ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్‌తో మ్యాచ్‌పై పట్టు బిగించింది. సఫారీ పేసర్లు కబిసో రబడ(4-59), లుంగి ఎంగిడి(3-38)ల ధాటికి ప్రధాన బ్యాటర్లు పెవిలియన్ చేరినా.. వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ(43), మిచెల్ స్టార్క్(58 నాటౌట్)ల అసమాన పోరాటంతో జట్టును ఆదుకున్నారు. సఫారీ పేసర్లకు ఎదురొడ్డిన ఈ జోడీ రెండో పట్టుదలగా ఆడింది. మూడో రోజు లియన్(2)ను రబడ ఔట్ చేశాక హేజిల్‌వుడ్(17) జతగా స్టార్క్ ప్రత్యర్థి బౌలర్లను విసిగించాడు. అజేయ అర్ధ శతకం బాదిన ఈ స్పీడ్‌స్టర్ పదో వికెట్‌కు 59 రన్స్ రాబట్టాడు. మరికాసేపట్లో లంచ్ అనగా ఈ ద్వయాన్ని.. మర్క్‌రమ్ విడదీశాడు. దాంతో, 207 వద్ద కంగారూ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. తొలిసారి ఐసీసీ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న దక్షిణాఫ్రికాకు విజయం కోసం 282 పరుగులు అవసరం. బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్ మీద సఫారీ బ్యాటర్లు నింపాదిగా ఆడితే టెస్టు గదను ముద్దాడడం సాధ్యమేనంటున్నారు విశ్లేషకులు.

**రబడ, ఎంగిడి జోరుతో..**

సెషన్ సెషన్‌కు ఆధిపత్యం మారతూ వస్తున్న ఫైనల్లో రెండో రోజు టీ సెషన్ తర్వాత దక్షిణాఫ్రికా పట్టుబిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో 138 ఆలౌటైన సఫారీ టీమ్.. అనంతరం బౌలర్ల విజృంభణతో ఆసీస్‌ను ఆలౌట్ అంచున నిలిపింది. పేస్‌కు అనుకూలిస్తున్న పిచ్ మీద కగిసో రబడ(2-15), లుంగి ఎంగిడి(3-35)లు కంగారూ బ్యాటర్లకు దడ పుట్టించారు. రబడ(4-59) ప్రత్యర్థిని ఆదిలోనే దెబ్బకొట్టాడు. డేంజరస్ ఉస్మాన్ ఖవాజా(6), కామెరూన్ గ్రీన్(0)లను ఔట్ చేసి కంగారూలకు షాకిచ్చాడు. ఆ తర్వాత లుంగి ఎంగిడి(3-38) తన మ్యాజిక్ చూపిస్తూ స్టీవ్ స్మిత్(13)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. కాసేపటికే మల్దర్ సూపర్ బాల్‌తో ట్రావిస్ హెడ్()ను బౌల్డ్ చేయగా..64కే ఐదో వికెట్ పడింది. వరుసగా వికెట్లు పడుతున్న జట్టును ఆదుకుంటాడనుకున్న కమిన్స్(6)ను ఎంగిడి బౌల్డ్ చేసి వాళ్ల కష్టాలను మరింత పెంచాడు. ఈ ఇద్దరి విజృంభణతో కమిన్స్ సేన ఒకదశలో 73కే ఏడు వికెట్లు కోల్పోయి.. మ్యాచ్‌ను చేజార్చుకునే ప్రమాదంలో పడింది. ప్రధాన ఆటగాళ్లంతా పెవిలియన్ చేరిన వేళ వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ(43) ఒంటరిపోరాటం చేశాడు. మిచెల్ స్టార్క్(58 నాటౌట్)తో కలిసి జట్టును ఆదుకున్నాడు. కంగారూ జట్టు ఆధిక్యాన్ని 200కు పెంచిన క్యారీని రబడ ఔట్ చేసి 8వ వికెట్ అందించాడు. చివరి రెండు వికెట్లకు ఎక్కువ సమయం పట్టదని అనుకున్నారంతా. కానీ, స్టార్క్ అసమాన పోరాటంతో ఆకట్టుకున్నాడు. లియాన్(2) సైతం వికెట్‌ను కాపాడుకోగా ఆసీస్ ఆలౌట్ ప్రమాదం తప్పించుకుంది. ఓవర్‌నైట్ స్కోర్ 144-8తో మూడో రోజు బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌ను తొలి సెషన్ మొదలైన కాసేపటికే నాథన్ లియాన్(2)ను రబడ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత హేజిల్‌వుడ్(17)తో కలిసి మిచెల్ స్టార్క్(58 నాటౌట్) జట్టు స్కోర్ 230 దాటించాడు. సఫారీ బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ.. బౌండరీలతో అలరించిన ఈ స్పీడ్‌స్టర్ అర్ధ శతకంతో ఆసీస్ ఆధిక్యాన్ని 280కి పెంచాడు. జిడ్డులా క్రీజును అంటుకుపోయిన ఈ ద్వయాన్ని మర్క్‌రమ్ విడదీయడంతో 207 వద్ద కమిన్స్ సేన ఇన్నింగ్స్ ముగిసింది.

## న్యూజిలాండ్‌తో వైట్‌బాల్ సిరీస్..
## ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్!




ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత పురుషుల జట్టు వచ్చే ఏడాది ఆరంభంలో స్వదేశంలో కీలక సిరీస్‌లు ఆడనుంది. జనవరిలో న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఎనిమిది మ్యాచ్‌ల సిరీస్ కోసం కివీస్ రానున్న నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వేదికలను ఖరారు చేసింది. శుక్రవారం చూచాయగా 8 స్టేడియాలను బీసీసీఐ ఎంపిక చేసింది. ఇందులో ఉప్పల్ స్టేడియం కూడా ఉండడం హైదరాబాద్‌లోని అభిమానులకు తీపికబురులాంటిదే. న్యూజిలాండ్‌తో భారత జట్టు మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. అన్నీ వైట్‌బాల్ మ్యాచ్‌లే కావడంతో ముందస్తుగానే వేదికలను ఖరారు చేసింది భారత బోర్డు. హైదరాబాద్ జైపూర్, మొహాలీ, ఇండోర్, రాజ్‌కోట్, గువాహటి, త్రివేండ్రం, నాగ్‌పూర్ వేదికగా మ్యాచ్‌లు జరపాలని బీసీసీఐ నిర్ణయించింది. జూన్ 14 శనివారం జరుగబోయే బీసీసీఐ సమావేశంలో వేదికలు, మ్యాచ్ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

**రెండు టెస్టుల సిరీస్**

కివీస్‌తో సిరీస్ అనంతరం అక్టోబర్‌లో వెస్టిండీస్, టీమిండియాల మధ్య రెండు టెస్టుల సిరీస్ జరుగనుంది. ఆ వెంటనే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో వైట్ బాల్ సిరీస్ ఉంటుంది. ఈమధ్యే విండీస్, సఫారీ సిరీస్ వేదికలను మార్చిన విషయం తెలిసిందే. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో పిచ్, ఔట్ ఫీల్డ్ మరమ్మతుల నేపథ్యంలో వెస్టిండీస్‌తో టెస్టులను అహ్మదాబాద్, ఢిల్లీలో జరపాలని బీసీసీఐ భావిస్తోంది. ఇక దక్షిణాఫ్రికాతో రెండు టెస్టులకు ఈడెన్ గార్డెన్స్, గువాహటి వేదిక కానుండగా.. మూడు వన్డేలను రాంచీ, రాయ్‌పూర్, వైజాగ్‌లో నిర్వహించనున్నారు.

# స్పోర్ట్స్

## ఫ్యామిలీ ఎమర్జెన్సీ..
## భారత్‌కు తిరిగొచ్చిన గౌతం గంభీర్



భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ మరో వారం రోజులలో ఆరంభం కానుంది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది. ఇప్పటికే ఇంగ్లండ్‌పై అడుగుపెట్టిన భారత జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. నేటి నుంచి భారత సీనియర్ టీమ్-ఇండియా 'ఎ' జట్ల మధ్య వార్మాప్ మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలో భారత జట్టుకు భారీ షాక్ తగిలింది. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా తిరిగి భారత్‌కు వచ్చేసినట్లు తెలుస్తోంది. రెవ్‌స్పోర్ట్స్ రిపోర్ట్ ప్రకారం.. గంభీర్ తల్లికి గుండెపోటు వచ్చినట్లుగా సమాచారం. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని, ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లుగా సదరు రిపోర్ట్ పేర్కొంది. ఈ క్రమంలోనే గంభీర్ హుటాహుటిన స్వదేశానికి వచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే గంభీర్ తిరిగి ఎప్పుడు ఇంగ్లండ్‌కు వెళ్తాడన్నది ఇంకా క్లారిటీ లేదు. తొలి టెస్టుకు ప్రారంభానికి ముందే జట్టుతో గంభీర్ తిరిగి కలిసే అవకాశముంది. కాగా వైట్‌బాల్ సిరీస్‌లలో కోచ్‌గా విజయవంతమైన గౌతీ.. టెస్టుల్లో మాత్రం ఇప్పటివరకు ఇంకా తన మార్క్‌ను చూపించలేకపోయాడు. అతడి నేతృత్వంలో భారత జట్టు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో ఘోర పరాభావాలను మూటకట్టుకుంది. దీంతో ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్ గంభీర్‌కు చాలా కీలకం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి స్టార్ ఆటగాళ్లు లేని యువ భారత జట్టు ఇంగ్లండ్ గడ్డపై ఎలా రాణిస్తుందో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. భారత కొత్త టెస్టు జట్టు కెప్టెన్‌గా యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ ఎంపికైన సంగతి తెలిసిందే.

# రామాయణ్‌ను వదిలేసుకున్న ప్రియాంక

## శూర్పణఖగా రకుల్!



ప్రస్తుతం తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రాల్లో రామాయణ్ ఒకటి. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సౌత్ స్టార్ హీరోయిన్ సాయిపల్లవి సీతగా నటిస్తోంది. కన్నడ స్టార్ యశ్ రావణుడి పాత్ర పోషిస్తున్నాడు. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇదివరకే మొదలైంది. వచ్చే ఏడాది దీపావళికి తొలి భాగాన్ని, 2027లో రెండో భాగాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారు.

**ప్రియాంక అవుట్**

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఫిల్మీదునియాలో చక్కర్లు కొడుతోంది. రావణుడి చెల్లెలు శూర్పణఖ పాత్ర కోసం స్టార్ హీరోయిన్లను సంప్రదించారట! మొదట ఈ అవకాశం గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాను వరించిందట. కానీ, తన చేతిలో ఉన్న ?ప్రాజెక్టులతో ఆమె ఫుల్ బిజీగా ఉందట. దీంతో రామాయణ్ చిత్రయూనిట్.. ప్రియాంకను వదిలేసి రకుల్ ప్రీత్ సింగ్‌ను శూర్పణఖ పాత్ర కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంత పెద్ద ప్రాజెక్టులో భాగం కావడం కంటే సంతోషం ఇంకేముంటుందని రకుల్ వెంటనే రామాయణ్‌కు ఓకే చెప్పినట్లు భోగట్టా!

రామాయణ్..

ఈ క్రమంలో ఆమెకు లుక్ టెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాల్సి ఉంది. రామాయణ్ విషయానికి వస్తే సన్నీ డియోల్ హనుమంతుడిగా, లారా దత్తా కైకేయిగా కనిపించనున్నారు. ఇక ప్రియాంక చోప్రా.. ప్రస్తుతం రాజమౌళి- మహేశ్‌బాబు (%నావీదీ%29) సినిమాతో బిజీగా ఉంది. అటు రకుల్.. చివరగా మేరే హజ్బెండ్ కీ బీవీ మూవీలో కనిపించింది. ప్రస్తుతం ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాల్లో నటిస్తోంది.

# ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నా..

దక్షిణాదిలో తాను క్యాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో చెప్పిన మాటలు నిజమేనని మరోసారి 'దంగల్' నటి ఫాతిమా పేర్కొంది. కానీ, తను చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపింది. ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నానని క్లారిటీ ఇచ్చింది. అతను ఒక ఏజెంట్ కావచ్చు లేదా చిన్న నిర్మాత కావచ్చని చెప్పింది. కానీ, దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పుపట్టలేదని స్పష్టత ఇచ్చింది. ఒకరి గురించి చెప్పిన మాటలను కొందరు అదేపనిగా అక్కడి పరిశ్రమ మొత్తాన్ని ఆపాదిస్తూ ప్రచారం చేయడం చాలా తప్పని పేర్కొంది. ' కాస్టింగ్ కౌచ్ అనేది ప్రతి పరిశ్రమలో ఉంది. అనేక రంగాలలో కూడా ఇలాంటి వాతావరణమే ఉంది. దారి వెంట వెళ్తున్న ఒక స్త్రీని అదేపనిగా చూస్తూ ఆమెను తప్పుగ చూసే వారు ఎందరో ఉన్నారు. వాటిని దాటుకుని నేటి మహిళ ముందుకు వెళ్తుంది.' అని ఆమె చెప్పింది. అమిర్ ఖాన్ నటించిన దంగల్ మూవీతో నటి ఫాతిమాకు మంచి గుర్తింపు వచ్చింది. గీతా ఫోగట్ పాత్రలో ఆమె అదరగొట్టేసింది. 2015లో ఆమె తెలుగులో నటించిన 'నువ్వు నేను ఒకటవుదాం' చిత్రం విడుదలైంది. ఆ మూవీ తర్వాత మరో సినిమా చేస్తున్న క్రమంలోనే ఒక నిర్మాత నుంచి కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో ఇలా చెప్పింది. ' హైదరాబాద్‌లో నేను చిన్నస్థాయి నిర్మాతలను కలుసుకున్నాను. ఒక హౌటల్‌లో దిగాను. ఆ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి నాతో మాట్లాడారు.



# కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా



చిత్రం ప్రీ రిలీజ్ తాజాగా వాయిదా పడింది. త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని మేకర్స్ ప్రకటించారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మల్టీ లింగ్వెల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇందులో భాగంగానే నేడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో పాటు ట్రైలర్ లాంఛ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ క్రమంలోనే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరుగడంతో 241 మంది మరణించారు. దీంతో వారికి నివాళులు అర్పిస్తూ.. ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసుకుంది చిత్రయూనిట్. త్వరలోనే కొత్త తేదీతో ముందుకు రాబోతున్నట్లు ప్రకటించింది.

# మూడు రోజుల ముందే ఇలా జరిగిందేంటి?

ప్రభాస్ 'రాజాసాబ్' సినిమా టీజర్.. ఈ నెల 16న రిలీజ్ చేస్తామని కొన్నిరోజుల క్రితం ప్రకటించారు. దీంతో అభిమానులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సమయంలో అనుకోనిది జరిగింది. ఎవరో టీజర్‌ని లీక్ చేశారు. దీంతో ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో మూవీ టీమ్ అలెర్ట్ అయిపోయింది. హెచ్చరిస్తూ ట్వీట్ చేసింది. రాజాసాబ్ కంటెంట్ ఎవరి సోషల్ మీడియాలోనైనా కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలానే అకౌంట్ సస్పెండ్ చేస్తాం. అందరూ మాకు సహకరిస్తారని అనుకుంటున్నాం' అని మూవీ టీమ్ ట్వీట్ చేసింది. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాని ఈ ఏడాది డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు కొన్నిరోజుల క్రితమే అనౌన్స్ చేశారు. హారర్ కామెడీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ నటించారు. సంజయ్ దత్ విలన్‌గా చేశాడు. తమన్ సంగీతమందించాడు. ఇప్పటికే చాన్నాళ్లుగా షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటం వల్ల ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల్లో రాబోయే టీజర్‌తో మూవీ కంటెంట్ ఏంటనేది క్లారిటీ వస్తుంది






# ఓటీటీలోకి వచ్చేసిన 'రానా నాయుడు 2'

విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన 'రానా నాయుడు' వెబ్ సిరీస్ సీజన్ 2 తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది. అమెరికన్ సిరీస్ రే డోనవన్‌కి రీమేక్‌గా వచ్చిన ఫస్ట్ సీజన్ మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీనికి కొనసాగింపుగా రెండో సీజన్‌ను తీసుకువచ్చారు మేకర్స్. కరణ్ అంశుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో సుర్వీన్ చావ్లా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, గౌరవ్ చోప్రా, ప్రియ బెనర్జీ, రాజేష్ జైస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



# 'కుబేరా' ప్రీ రిలీజ్ ఈవెంట్.. కొత్త డేట్ ఇదే.!

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర' పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు మేకర్స్. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.